
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

గుంటూరు జిల్లా వార్తలు

5

గురువారం 1 మే 2025



ఉష్ణోగ్రత (అంచనా)

1-5-2025	గరిష్టం	కనిష్టం
గుంటూరు	40	28
తెనాలి	39	28
నరసరావుపేట	41	27
బాపట్ల	37	29
రెంటచింతల	42	27

అమరావతి

అష్టదిగ్బంధనం

- రేపే ప్రధాని మంత్రి మోదీ పర్యటన
- సిద్ధమైన బహిరంగ సభా వేదిక ప్రాంగణం
- రాజధాని గ్రామాల్లో విస్తృతంగా పోలీసుల తనిఖీలు
- 100 మంది ఐపీఎస్‌లు.. 6 వేల మంది పోలీసులతో భద్రత



ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి నారాయణ, ఐజీ త్రిపాఠి



సిద్ధమైన ప్రధాన వేదిక, రైతుల కోసం ఏర్పాటు చేసిన గ్యాలరీలు





ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి

తుళ్లూరు(వెలగపూడి), తాడికొండ, గుంటూరు, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ప్రధాని నరేంద్రమోదీ శుక్రవారం సాయంత్రం రాజధాని అమరావతికి రానున్నారు. ఈ క్రమంలో రాజధాని అమరావతిలో ప్రధాని పర్యటించనున్న ప్రాంతాన్ని ఇప్పటికే అష్టదిగ్బంధనం చేశారు. మోదీ పర్యటనకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. వెలగపూడి సచివాలయం దగ్గర్లో ప్రధాని సభ ఏర్పాట్లన్నీ బుధవారం సాయంత్రానికి అధికారులు పూర్తి చేశారు. ప్రధాని సభను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంది. నాలుగు హెలీ ప్యాడ్‌లను సిద్ధం చేశారు. సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రధానితో ఉంటారు. రాజధానికి భూములిచ్చిన రైతుల కోసం ప్రత్యేక గ్యాలరీను కూడా సిద్ధం చేశారు. ప్రధాని పర్యటనకు మూడంచెల భద్రత ఏర్పాటు చేస్తున్నారు. ప్రధాని పాల్గొనే బహిరంగ సభ వేదిక చుట్టూ ఎస్‌పీజీ బలగాలే పహారా కాయనున్నాయి. ఆ తర్వాత ఇంటిలిజెన్స్ వర్గాలతో పాటు బాంబ్ డిస్పోజల్ బృందాలు, డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లతో తనిఖీలు చేయనున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రధాని పర్యటనపై కేంద్ర హోంశాఖతో పాటు రాష్ట్ర పోలీసు యంత్రాంగం పూర్తిగా దృష్టి సారించింది. మోదీ పర్యటన నేపథ్యంలో రాష్ట్ర నలుమూల నుంచి ఆరు వేల మంది పోలీసులు విధులు నిర్వహించడానికి అమరావతి చేరుకున్నారు. 100 మంది ఐపీఎస్‌లు, 50 మంది ఏఎస్పీలు, 150 మంది డీఎస్పీలు, 250 మంది సీఐలు, 1000 మంది ఎస్‌ఐలతో పాటు ఆరు వేల మంది సిబ్బంది భద్రతా విధుల్లో నిమగ్నమయ్యారు. వీరంతా సోమవారం ఇక్కడకు చేరుకున్నారు. తాడికొండ, తాడేపల్లి, తుళ్లూరు, నల్లపాడు, మంగళగిరి తదితర ప్రాంతాల్లో బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఏపీఎస్పీ, ఏపీ గ్రేహౌండ్స్‌ను స్పెషల్ పోలీసు సిబ్బంది పీఎం సభకు భద్రతకు కోసం వచ్చాయి. ఎస్పీజీ, ఎస్ఎస్‌జీ కమాండోలు సభా ప్రాంగణాన్ని పరిశీలించారు. తాడికొండ, తుళ్లూరు పరిసర ప్రాంతాల్లో ఎక్కడ చూసినా పోలీసులు నిరంతం గస్తీ కాస్తున్నారు. ప్రధాని పర్యటించే ప్రాంతాన్ని ఇప్పటికే హైసెక్యూరిటీ జోన్‌గా ప్రకటించారు. అడిషనల్ డీజీ రవిశంకర్ అయ్యన్నార్ నేతృత్వంలో ఐజీలు, డీఐజీలు, ఎస్పీలు, నాన్ క్యాడర్ ఎస్పీలు,

(మిగతా 8వ పేజీలో)

నేడు, రేపు నిషేధాజ్ఞలు

గురు, శుక్రవారాల్లో రాజధాని ప్రాంతంలో అనేక నిషేధాజ్ఞలు అమలులో ఉండనున్నాయి. ప్రధాని పాల్గొనే ప్రాంతంలో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే అదుపులోకి తీసుకోవాలంటూ ఇప్పటికే ఉన్నతాధికారులు కింది స్థాయి సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. తీవ్రవాద కార్యకలాపాలకు సంబంధించిన కదలికలపై కౌంటర్ ఇంటెలిజెన్స్ బృందాలు ఆరాతీస్తున్నాయి. ప్రధాన మంత్రి పర్యటన నేపథ్యంలో గురువారం మధ్యాహ్నం నుంచి శుక్రవారం రాత్రి వరకు తాడికొండ, తుళ్లూరు మండలా పరిధిలోని గ్రామాల్లో దుకాణాలు మూసేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

వెస్ట్ బైపాస్, కృష్ణా బ్రిడ్జిపై రాకపోకలకు అనుమతి

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

ప్రధాని మోదీ అమరావతి పర్యటన నేపథ్యంలో ఇంకా నిర్మాణం పూర్తికాని విజయవాడ వెస్ట్ బైపాస్, కృష్ణా బ్రిడ్జిపై వాహనరాకపోకలకు అధికారులు తాత్కాలికంగానే అనుమతించారు. ఎన్టీఆర్, ఏలూరు జిల్లాల నుంచి సభకు తరలివచ్చే వాహనాలకు విజయవాడ పశ్చిమ బైపాస్ మీదగా అనుమతించారు. గొల్లపూడి ఫ్లైఓవర్ దాటిన తర్వత ఎన్‌హెచ్ - 65 పై ఉన్న ఆర్‌వోబీ మీదగా సూరాయపాలెం నుంచి కృష్ణానదిపై కొత్తగా నిర్మితమైన బ్రిడ్జి మీదగా రాజధానిలోని వెంకటపాలెం గ్రామంలోకి వెళ్లి అక్కడ నుంచి సభాస్థలికి సమీపంలో ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్లేస్‌లోకి వాహనాలు చేరుకోవచ్చు. బ్రిడ్జిని సిద్ధం చేయడం కోసం శరవేగంగా బీటీ లేయరు పనులు పూర్తి చేశారు. మూడు కిలోమీటర్ల పొడవున కృష్ణా బ్రిడ్జి మీద ప్రయాణిస్తూ ఒక వైపు కృష్ణా నది అందాలు, మరోవైపు దూరాన ప్రకాశం బ్యారేజ్, నది మధ్యలో దీవులు వీక్షించుకుంటూ అమరావతి రాజధానిలోకి అడుగు పెట్టవచ్చు. అమరావతి సభ పుణ్యమా అని ప్రజలంతా కృష్ణాబ్రిడ్జి గురించి తెలుసుకునే అవకాశం ఏర్పడింది.

వర్షం వస్తే పార్కింగ్‌కు ప్లాన్ బీ

అమరావతి సభకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో తరలివచ్చే వారి వాహనాల పార్కింగ్‌కు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేశారు. జిల్లాల వారీగా వాహనాల పార్కింగ్‌కు 11 ప్రాంతాలను ఎంపిక చేశారు. అయితే వర్షం పడినా పార్కింగ్‌కు ఇబ్బంది లేకుండా చూడాలని సీఎం చంద్రబాబునాయుడు అధికారులకు ఆదేశాలిచ్చారు. ఈ క్రమంలో రాజధానిలో పరిధిలో గత టీడీపీ హయాంలో ఏర్పాటు చేసిన 360 కిలోమీటర్ల రోడ్లను వాహనాల పార్కింగ్‌కి వినియోగించుకునేలా ప్లాన్‌బీని అధికారులు సిద్ధం చేశారు. ప్లాన్ బీ ప్రకారం 3000 బస్సులు, వెయ్యి కార్ల పార్కింగ్ ఏర్పాట్లు చేశారు.

రూ.58 వేల కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపన

అమరావతి రాజధాని నగరంలో ఏకకాలంలో రూ.58 వేల కోట్ల విలువ కాగల బహుళాభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ శంకుస్థాపన చేయనున్నారు. పీఎంవో అధికారికంగా వాటిని ధ్రువీకరించింది. శుక్రవారం సాయంత్రం ప్రధాని పునాదిరాయి వేసే ప్రాజెక్టుల్లో శాశ్వత అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయం, ఇతర పరిపాలన భవనాలు, 5,200 కుటుంబాలకు నివాసాలున్నాయి. వీటి విలువ రూ.11,240 కోట్లుగా పీఎంవో పేర్కొన్నది. రూ.17,400 కోట్లు ఖర్చయ్యే 320 కిలోమీటర్ల రోడ్లు, భూగర్భ పైపులైన్లు, కేబుల్స్ నిర్మాణం తదితరాలున్నాయి. రూ.20,400 కోట్లు కాగల ఎల్‌పీఎస్‌లో 1,281 కిలోమీటర్ల రోడ్లు, సెంట్రల్ మీడియన్స్, సైకిల్ ట్రాక్‌లు, రాజధానిని అనుసంధానించే ప్రాజెక్టులున్నాయి. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహకారంతో నిర్మాణం జరగనున్న ఈ అభివృద్ధి పనులు ప్రధాని పర్యటన ముగిసిన మరుసటి రోజు నుంచే పరుగులు పెట్టనున్నాయి. ఇందుకు సంబంధించి ఇప్పటికే యంత్రాలు, కార్మికులు పెద్దసంఖ్యలో ఆయా ప్రాంగణాలకు చేరి ఉన్నారు.



..అంతకు మించి



'ముందస్తుగా ఆస్తి పన్ను చెల్లించి.. 5 శాతం రాయితీ పొందండి.' అని ప్రభుత్వం ఇచ్చిన పిలుపునకు విశేష స్పందన లభించింది. మునిసిపాలిటీల్లో పన్ను చెల్లింపుదారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. రాయితీ వెసులుబాటు పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాలోని పురపాలక సంఘాలకు కాసుల వర్షం కురిపించింది. గతంలో ఎన్నడూ లేనంతగా రికార్డు స్థాయిలో పన్ను వసూళ్లు జరిగాయి. నెల రోజుల్లో దాదాపు రూ.104 కోట్లు పన్ను చెల్లించడం విశేషం.

- లక్ష్యాలకు మించి వసూలైన ఆస్తి పన్ను
- మునిసిపాలిటీలకు.. కాసుల వర్షం
- కలిసొచ్చిన 5 శాతం పన్ను రాయితీ
- ఏప్రిల్‌లో ముందస్తు పన్ను వసూళ్లు రూ.104 కోట్లు
- స్వచ్ఛందంగా స్పందించిన పన్నుదారులు
- రాష్ట్రంలో అద్దంకి ప్రథమం.. వినుకొండ ద్వితీయం

(గుంటూరు, నరసరావుపేట ఆంధ్రజ్యోతి)

పన్ను వసూలుకు మునిసిపల్ సిబ్బంది ఇళ్ల చుట్టూ తిరగాల్సి వచ్చేది. ఈ పరిస్థితి లేకుండానే పన్నుదారులు స్వచ్ఛందంగా పురపాలక కార్యాలయాలకు వచ్చి మరీ పన్ను చెల్లించి.. రాయితీని సద్వినియోగం చేసుకున్నారు. గత నెల 1వ తేదీ నుంచి అమలులో ఉన్న రాయితీ పథకం బుధవారంతో ముగిసింది. రాయితీపై పన్ను వసూలులో అద్దంకి పురపాలిక రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం.. వినుకొండ ద్వితీయ స్థానంలో నిలిచింది.

అంచనాలకు మించి..

ఆస్తి పన్ను ముందస్తుగా చెల్లిస్తే 5 శాతం రాయితీ ఏప్రిల్ నెలకు మాత్రమే అమలు చేశారు. మునిసిపాలిటీలు కూడా దీనిపై విస్తృత ప్రచారం నిర్వహించాయి. ఈ మేరకు పన్నుదారులు స్పందించడంతో అంచనాలకు మించి పన్ను వసూలైంది. వార్షిక పన్ను డిమాండ్‌లో అద్దంకి మునిసిపాలిటీలో 40.99 శాతం, వినుకొండ మునిసిపాలిటీలో 38.32 శాతం పన్ను చెల్లించారు. ఆరు నెలల్లో వసూలు అయ్యే పన్ను ఒక నెలలో వసూలు కావడం విశేషం. పన్ను వసూలులో పురపాలక సంఘాలు గణనీయమైన వృద్ధిని సాధించాయి.

గుంటూరులో ఒక్క రోజే రూ.4 కోట్లు..


గుంటూరు కార్పొరేషన్‌లో బుధవారం ఒక్క రోజే రూ.4 కోట్లకు పైగా పన్ను చెల్లించడం గమనార్హం. నరసరావుపేట మునిసిపాలిటీ 30 శాతం.. గతేడాది కన్నా అధికంగా పన్ను వసూలు చేసింది. చిలకలూరిపేట పురపాలిక 100.50 శాతం, సత్తెనపల్లి మునిసిపాలిటీ 73.20 శాతం వినుకొండ 14.40, పిడుగురాళ్ల 57.84, మాచర్ల 44, దాచేపల్లి 54.50, గురజాల 87.40, గుంటూరు కార్పొరేషన్ 16.60, పొన్నూరు 51.60, తెనాలి 10.90, మంగళగిరి, తాడేపల్లి 38.55, అద్దంకి 21.90, రేపల్లె 45.90, చీరాల 17.50, బాపట్ల 113.20 శాతం అంటే గతేడాది కంటే అధికంగా పన్ను వసూలు చేశాయి. ఇది మునిసిపాలిటీలు సాధించిన ఘనత కాదని... పన్నుదారులు స్వచ్ఛందంగా స్పందించడం వల్లే సాధ్యమైందని చెప్పవచ్చు. పెద్ద ఎత్తున పన్ను చెల్లించడంతో పురపాలక సంఘాలకు ఆర్థిక వెసులుబాటు కలిగింది. జీతాలు సకాలంలో చెల్లించడంతో పాటు ప్రగతి పనులను వేగవంతం చేసే అంకాశం ఏర్పడింది.

మునిసిపాల్టీల వారీగా రాయితీపై పన్ను చెల్లింపు ఇలా

	వార్షిక డిమాండ్ రూ కోట్లలో	పన్ను చెల్లింపు	వసూలు శాతం
పల్నాడు జిల్లా			
నరసరావుపేట	22.18	4.77	21.49
చిలకలూరిపేట	25.17	2.57	10.22
వినుకొండ	7.03	2.68	38.13
సత్తెనపల్లి	10.23	1.98	19.34
పిడుగురాళ్ళ	7.89	1.94	24.65
మాచర్ల	8.33	1.64	19.72
దాచేపల్లి	3.12	0.73	23.32
గురజాల	1.95	0.46	23.39
బాపట్ల జిల్లా			
అద్దంకి	5.28	2.14	40.52
చీరాల	15.38	4.55	29.59
బాపట్ల	15.36	3.34	21.75
రేపల్లె	6.84	1.98	28.98
గుంటూరు జిల్లా			
గుంటూరు	338.72	52.72	15.57
తెనాలి	32.85	7.37	22.43
పొన్నూరు	7.85	2.29	29.24
మంగళగిరి,తాడేపల్లి	46.21	12.82	27.74

వెంకన్నకే శఠగోపం

- తెనాలిలో దేవదాయానికి గండి
- అధికార పార్టీ నేతల పేరుచెప్పి దోపిడీ
- థియేటర్, దుకాణం ఉన్నా ఖాళీ స్థలమని వేలం
- కంచే చేను మేసిన చందంగా దేవదాయశాఖాధికారుల తీరు



వైకుంఠపురం ఆలయం ముఖద్వారం

తెనాలి, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): తెనాలిలోని శ్రీలక్ష్మీపద్మావతీ సమేత శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయానికి పట్టణ నడిబొడ్డున ఉన్న సత్యన్నారాయణ టాకీస్, వైకుంఠపురం ఆలయ ప్రాంగణంలో దుకాణాలు ఉన్నాయి. వీటికి ఇటీవల నిర్వహించిన వేలంపై అనేక అనుమానాలు ఉన్నాయి. అవకాశం ఉన్నంత దోచేసి వెంకన్నకు శఠగోపం పెట్టారన్న విమర్శలున్నాయి. ఈ వేలం ప్రక్రియలో కంచే చేను మేసిన చందంగా దేవదాయశాఖాధికారులు వ్యవహరించారన్న విమర్శలున్నాయి. దేవుడి ఆదాయాన్ని కాపాడాల్సిన అధికారులే వేలందారులతో కుమ్మక్కయ్యారో! లేక వారు చెబుతున్నట్లు అధికార పార్టీ నేతలే నిజంగా జోక్యం చేసుకున్నారో కానీ, మొత్తానికి వెంకన్న ఆదాయానికి గండి కొట్టారు. పట్టణ నడిబొడ్డున థియేటర్ స్థలం విలువ రూ.100 కోట్ల పైన ఉంటే, అద్దె కూడా ఆ స్థాయిలోనే ఉండాలి. నిత్యం భారీగా భక్తులు వచ్చే వైకుంఠపురం ఆలయంలో దుకాణాలకు అంతే డిమాండ్ ఉంది. సాధారణంగా దేవదాయ శాఖ నిబంధనల ప్రకారం గతంలో ఉన్న ఆదాయానికి మించి వేలం నిర్వహించాలి. కానీ ఇక్కడ గతంలో నిర్ణయించిన మొత్తాల్లోనే కోత వేసి వేలం నిర్వహించారు. వైకుంఠపురం ఆలయంలో 9 షాపులుంటే, వాటిలో కొబ్బరికాయల దుకాణానికి గతంలో ఉన్న రూ.13 లక్షల అద్దెను రూ.8 లక్షలకు తగ్గించారు. ప్లాస్టిక్ బొమ్మలు, ఫ్యాన్సీ సామగ్రి విక్రయించే దుకాణానికి గతంలో రూ.8.5 లక్షల అద్దె ఉంటే, దానిని రూ.5.5 లక్షలకు తగ్గించారు. డిమాండ్ తక్కువగా ఉండే మిగిలిన ఏడు దుకాణాలకు మాత్రం నిబంధనల ప్రకారం పెంచి చూపించారు. ఈ రెండు దుకాణాలకు సంబంధించే రూ.8 లక్షలు ఆదాయానికి గండి కొట్టారు. ఈ వ్యవహారంలో రూ.5 లక్షల వరకు చేతులు మారిందన్న ఆరోపణలున్నాయి. దీనికితోడు బినామీల ముసుగులో పాతవారే తక్కువ రేటుకు పాడుకునేలా చక్రం తిప్పితే, దీనిని అధికార పార్టీ నేతలపై నెట్టేసి, వారి సిఫార్సుల వల్లే తగ్గించామని అధికారులు బహిరంగంగా చెబుతున్నారన్న విమర్శలున్నాయి. అదేమంటే ఉన్నతాధికారులకు పంపాలని, లేకుంటే మీ తగ్గింపులు కానీ, వేలం కానీ చెల్లుబాటు కావని, ఆ మొత్తాలు చెల్లించాల్సిందేనంటూ వసూలు చేశారని దుకాణదారులు చెప్తున్నారు. నిజంగా దీని వెనుక అధికారుల పాత్ర లేదనుకుంటే, నిబంధనలకు విరుద్ధంగా జరిగిన వేలాన్ని ఇప్పటికే రద్దుచేసి ఉండాలి. అది జరగకపోవటంతో వారి పాత్రపైనా బలమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి.

పెద్ద థియేటర్ ఉంటే ఖాళీ స్థలమని చూపి వేలం

దేవదాయశాఖ ఆస్తులు అద్దెకు వేలం నిర్వహిస్తే దాని స్వరూపాన్ని వేలంలో చూపించి ధర నిర్ణయించాలి. కానీ తెనాలికి నడిబొడ్డున, అత్యంత రద్దీ ప్రదేశంలో గజం రూ.5 లక్షలు వరకు పలికే ప్రదేశంలో 2,700 చదరపు గజాల ఖాళీ స్థలానికి వేలం నిర్వహిస్తే అద్దె రూ.లక్షల్లో ఉంటుంది. అయితే శాఖకు ఆదాయాన్ని తెచ్చిపెట్టాలనే ఆలోచనతో వేలం నిర్వహిస్తే 2,700 చదరపు గజాల్లో థియేటర్ ఎంత విస్తీర్ణంలో ఉంది, మిగిలిన ఖాళీ స్థలం ఎంత? దీనికింద ఎన్ని షాపులు ఉన్నాయా అనేది స్పష్టంగా చూపాలి. కానీ పాత థియేటర్ అని ప్రస్తావించడం మినహా ఏ వివరాలు లేకుండా ఖాళీ స్థలమని ప్రకటనలో పేర్కొని వేలం నిర్వహించారు. ఇక్కడ థియేటర్‌తో సంబంధం లేకుండా ఆవరణలో ఉన్న దుకాణం, ఇతర సముదాయాలను అద్దెకిస్తేనే రూ.లక్ష వరకు ఆదాయం వస్తుంది. థియేటర్‌ను కూడా సీజన్‌లో చిన్నపాటి శుభకార్యాలకు అద్దెకిచ్చినా ఆదాయానికి ఢోకాలేదు. అయితే దీనికి నిన్నటి వరకు రూ.96,150 నెలవారీ అద్దె ఉంటే, ఈసారి వేలంలో పాట మొత్తాన్ని పెంచేందుకు కొందరు ముందుకు వచ్చినా, ఓ నేత పేరుచెప్పి అధికారులు, స్థానికులు దానికి గండి కొట్టారు. ఎక్కువ మందిని పాట పెంచనివ్వకుండా, కేవలం రూ.1,28,000కే ముగించారు. ఎక్కువ మొత్తం వెచ్చించేందుకు వచ్చిన వారిని ష్యూరిటీ గ్యారెంటీ, అడ్వాన్స్‌లు అంటూ నిబంధనలతో బెదిరించారనే విమర్శ ఉంది.



సత్యన్నారాయణ టాకీస్ ఉండగా ఖాళీ స్థలంగా చూపుతూ వేలానికి సిద్ధమైన అధికారులు

తురకపాలెంలో చిన్నారి కిడ్నాప్

నిద్రిస్తున్న బాలుడిని అపహరించిన దుండగులు



గుంటూరు, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని తురకపాలెంలో ఏడాది బాలుడు కిడ్నాప్‌కు గురయ్యాడు. పోలీసుల కథనం మేరకు.. తురకపాలేనికి చెందిన గారపాటి కుమారి, రత్నం దంపతులకు ముగ్గురు కుమార్తెలు. వారిలో పెద్ద కుమార్తెకు వివాహం చేసారు. మిగిలిన ఇద్దరు కుమార్తెలను మహిళా ప్రాంగణంలో చేర్పించారు. కాగా ఏడేళ్ళ క్రితం రత్నం మృతి చెందాడు. ఆ తర్వాత కుమారి అనకాపల్లికి చెందిన సింగంపల్లికి చెందిన రాజును రెండో వివాహం చేసుకుంది. వారికి ఇద్దరు కుమారులు సంతానం. పెద్ద కుమారుడ్ని మహిళా ప్రాంగణంలో చేర్పించారు. ఏడాది వయస్సు ఉన్న రెండో కుమారుడు తల్లి దండ్రుల వద్దే ఉంటున్నాడు. అయితే కుమారి ఆలయాలు, మసీదుల వద్ద బిక్షాటన చేస్తుంటుంది. రాజు ఖాళీగానే ఉంటాడు. వారు తురకపాలెంలోని ధర్మసత్రంలో నివాసం ఉంటారు. కాగా 29న అర్ధరాత్రి తర్వాత తల్లిదండ్రుల వద్ద నిద్రపోతున్న ఏడాది కుమారుడ్ని కారులో వచ్చిన గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకుపోయారు. గమనించిన తల్లిదండ్రులు కేకలు వేస్తూ వెంట పడినా వారు పారిపోయారు. బాధితుల ఫిర్యాదు మేర కు నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేశారు.

ఫలించని.. ఈ-శ్రమ్

- అసంఘటిత కార్మికులకు అక్కరకురాని కార్డులు
- కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతో పరిష్కారం కాని క్లెయిములు
- గడిచిన నాలుగేళ్లలో 2 వేలకు పైగా క్లెయిములు
- పరిష్కారానికి నోచుకుంది 2 మాత్రమే!
- జిల్లాలో అర్హులైన లబ్ధిదారులు 20 లక్షలకు పైమాటే
- 'ఈ- శ్రమ్' కార్డులు పొందింది 2.20 లక్షల మందే..

8

పీఎం పర్యటన నేపథ్యంలో వాహనాల దారి మళ్లింపు

రేపటి ఉదయం 5 నుంచి రాత్రి 10 గంటల వరకు ఆంక్షలు

6

పొగాకు కొనుగోలు చేసేంతవరకు ఆందోళనలు

గుంటూరు(తూర్పు), ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఉన్న మొత్తం పొగాకును కొనుగోలు చేసేంతవరకు ఆందోళనలు నిర్వహించాలని రైతు సంఘాల సమన్వయ సమితి సమావేశం నిర్ణయించింది. గుంటూరులోని పీఎల్ రావు భవన్



సమావేశంలో పాల్గొన్న రైతు సంఘాల సమన్వయ సమితి నాయకులు

లో బుధవారం రైతు సంఘ నాయకుల రాష్ట్రస్థాయి సమావేశం జరిగింది. వారు మాట్లాడుతూ రెండు నెలల నుంచి రాష్ట్రంలో పొగాకు కొనుగోలు ప్రక్రియ ఆగిపోయిందని, దీంతో రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందన్నారు. ముఖ్యంగా బ్లాక్ బర్లీ కొనుగోలును పూర్తిగా నిలిపివేశారని పేర్కొన్నారు. రైతులు ఎకరాకు రూ.3 లక్షలు పెట్టుబడి పెట్టారని, పంట చేతికివచ్చే సమయంలో కంపెనీలు తమకేం సంబంధం లేదన్నట్లుగా వ్యవహరిస్తున్నాయన్నారు. లాం ఫామ్‌లో పొగాకు కంపెనీలతో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు మొత్తం పొగాకు కొనుగోలు చేయాలని ఆదేశాలు ఇచ్చారని గుర్తుచేశారు. దీనికి కంపెనీలు సుముఖత వ్యక్తం చేశాయని, మే నెలలోపు పొగాకు మొత్తం కొనుగోలు చేయకపోతే రైతులతో భారీ ఎత్తున ఆందోళన దిగుతామని హెచ్చరించారు. నాణ్యత, తేమశాతం పేరుతో కొనుగోలు ఆపివేస్తే ప్రభుత్వమే బాధ్యత తీసుకోవాలన్నారు. పలు రైతు సంఘాల రాష్ట్ర నాయకులు వి.కృష్ణయ్య, కేవీవీ ప్రసాదు, కొల్లా రాజమోహన్, ఎం.హరిబాబు, పి.జమలయ్య, వై.రాధాకృష్ణమూర్తి, నరసింహారావు, అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

లా సెట్‌కు ఉచిత శిక్షణ

గుంటూరు (విద్య) ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): న్యాయ కోర్సుల్లో ప్రవేశం కోసం నిర్వహించే లా సెట్-25కు ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు జాగర్లమూడి చంద్రమౌళి, న్యాయ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టినేని సుధాకరబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 2న ఉదయం 9 గంటల నుంచి తరగతులు కళాశాల ఆవరణలో మొదలువుతాయని పేర్కొన్నారు. మూడేళ్ల, ఐదేళ్ల కోర్సులకు జూన్ 5న ప్రవేశ పరీక్షలు ఉంటాయని, వివరాలకు 0863-2350330, 98485 50353 నంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

పీఎం పర్యటన నేపథ్యంలో వాహనాల దారి మళ్లింపు

రేపటి ఉదయం 5 నుంచి రాత్రి 10 గంటల వరకు ఆంక్షలు

గుంటూరు, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన కారణంగా శుక్రవారం జాతీయ రహదారుల్లో ట్రాఫిక్ దారి మళ్లిస్తున్నట్లు పోలీస్ ఉన్నతాధికారులు తెలిపారు. 2న ఉద యం 5 నుండి రాత్రి 10 గంటల వరకు ట్రాఫిక్ మళ్లింపులు అమ లులో ఉంటాయని వెల్లడించారు. అమరావతిలో శంకుస్థాపన కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన, సంబంధిత బహిరంగ సభ సజావుగా సాగడానికి జాతీయ, రాష్ట్ర రహదారులపై వాహన రద్దీని నివారించడానికి.. ప్రజల సౌకర్యార్థం ఈ క్రింద విధంగా ట్రాఫిక్ మళ్లిస్తున్నట్లు వివరించారు.

ట్రాఫిక్ మళ్లింపులు (భారీ, ఇతర వాహనాలతో సహా)..

చెన్నై వైపు నుండి విశాఖపట్నంకు వయా విజయవాడ మీదుగా.. ఇబ్రహీంపట్నం, నందిగామ, వైపుకు వెళ్ళ భారీ గూడ్స్ వాహనాలను ఒంగోలు జిల్లా త్రోవగుంట నుండి చీరాల- బాపట్ల - రేపల్లె - అవనిగడ్డ- పామర్రు గుడివాడ హనుమాన్ జంక్షన్ మీదుగా విశాఖపట్నం, ఇబ్రహీంపట్నం వైపునకు మళ్లించడం జరుగుతుందన్నారు. విశాఖపట్నం నుండి చెన్నై వైపు వాహనాలు కూడా అదే మార్గంలో వెళ్లాలని సూచించారు.

- చిలకలూరిపేట వైపు నుండి విశాఖపట్నం వెళ్లే వాహనాలను ఎన్‌హెచ్ - 16 మీదుగా పెదనందిపాడు, కాకుమాను, పొన్నూరు, చందోలు, చెరుకుపల్లి, భట్టిప్రోలు, పెనుమూడి బ్రిడ్జ్ మీదుగా.. అవనిగడ్డ, పామర్రు గుడివాడ - హనుమాన్ జంక్షన్ మీదుగా విశాఖపట్నం వైపు మళ్లించినట్లు తెలిపారు.
- చెన్నై నుండి విశాఖపట్నం వెళ్లే వాహనాలను బోయపాలెం క్రాస్ వద్ద నుండి ఉన్నవ గ్రామం, ఎ.బి.పాలెం, వల్లూరు, పాండ్రపాడు, పొన్నూరు, చందోలు, చెరుకుపల్లి, భట్టిప్రోలు, పెనుమూడి బ్రిడ్జ్ మీదుగా.. అవనిగడ్డ, పామర్రు -గుడివాడ-హనుమాన్ జంక్షన్ నుండి విశాఖపట్నం వైపు మళ్లించినట్లు తెలిపారు.
- గుంటూరు నుండి విశాఖపట్నం వైపు వెళ్లే వాహనాలను బుడంపాడు క్రాస్ మీదుగా తెనాలి - వేమూరు- కొల్లూరు - వెల్లటూరు జంక్షన్ - పెనుముడి బ్రిడ్జ్ మీదుగా... అవనిగడ్డ, పామర్రు - గుడివాడ - హనుమాన్ జంక్షన్ నుంచి విశాఖపట్నం వైపు మళ్లించినట్లు తెలిపారు.
- గన్నవరం నుండి హైదరాబాద్‌కు వయా ఆగిరిపల్లి - శోభనాపురం, గణపవరం, మైలవరం జి. కొండూరు ఇబ్రహీంపట్నం మీదుగా వెళ్లాలి.
- విశాఖపట్నం నుండి హైదరాబాద్ వైపు : హనుమాన్ జంక్షన్ నుంచి నూజివీడు - మైలవరం జి.కొండూరు - ఇబ్రహీంపట్నం వైపు భారీ గూడ్స్ వాహనాలు వెళ్లాలని సూచించారు. హైదరాబాద్ నుండి విశాఖపట్నం ఇదే మార్గంలో వెళ్లాలని తెలిపారు.

మల్టీ-యాక్సిల్ గూడ్స్ వాహనాలకు ప్రత్యేక సూచనలు

చెన్నై నుండి విశాఖపట్నం: ఈ వాహనాలు చిలకలూరిపేట, ఒంగోలు, నెల్లూరు వద్ద జాతీయ రహదారి దగ్గర మళ్లింపు లేకుండా నిలిపివేసుకోవాలని సూచించారు.

విశాఖపట్నం నుండి చెన్నై: ఈ వాహనాలు హనుమాన్ జంక్షన్, పొట్టిపాడు టోల్ గేట్ వద్ద జాతీయ రహదారి దగ్గర నిలిపివేయాలన్నారు.

ఆగిన అన్ని మల్టీ-యాక్సిల్ వాహనాలు మే 2న రాత్రి 9 గంటల తర్వాత ముందుకు సాగడానికి అనుమతిస్తామని తెలిపారు. ఈ సమయంలో ట్రాఫిక్ సజావుగా సాగేలా చూసేందుకు ప్రయాణికులు సహకరించాలని పోలీస్ అధికారులు కోరారు.

జీవితాంతం రుణపడి ఉంటాం

- కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు
- తాకట్టులోని ఇంటి పత్రాలు విడిపించి అందజేత
- ఆనంద భాష్పాలతో.. ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు



షేక్ ఫాతిమా కుటుంబసభ్యులకు ఇంటి పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

పిడుగురాళ్ల, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ఇచ్చిన మాటకు కట్టుబడి.. నిలబడ్డారు గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు. తాకట్టు లో ఉన్న కార్యకర్త ఇంటి పత్రాలను విడిపించి.. ఆ కుటుంబానికి భరోసా కల్పించారు. పిడుగురాళ్ల పట్టణంలోని 13 వార్డుకు చెందిన షేక్ సుభాని టీడీపీ ఆవిర్భావం నుండి క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా పనిచేశాడు. ప్రతి కార్యక్రమంలో చురుకుగా పాల్గొనే వాడు. రెండు నెలల క్రితం సుభాని గుండెపోటుతో మృతి చెందగా పరామర్శించేందుకు సుభాని ఇంటికి యరపతినేని వెళ్లారు. సుభాని భార్య ఫాతిమా కన్నీటి పర్యంతమవుతూ.. ఉన్న ఇంటిని భర్త తాకట్టు పెట్టాడని, తాము ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నామంటూ ఎమ్మెల్యేకు గోడు వెళ్లబోసుకుంది. పిల్లల చదువు, కుటుంబం నిర్వహణ కూడా కష్టంగా మారిందని ఫాతిమా కుటుంబ సభ్యులు వాపోయారు. దీంతో చలించిన యరపతినేని అప్పటికప్పుడు ఆ ఇంటిని తాకట్టు నుండి విడిపించేందుకు, కుటుంబ పోషణ నిమిత్తం రూ. 3 లక్షల నగదును గత నెలలో అందించారు. తాకట్టులో ఉన్న ఇంటిని విడిపించి పత్రాలను తానే స్వయంగా అందిస్తానని చెప్పి.. బుధవారం సుభాని భార్య ఫాతిమా, కుటుంబ సభ్యులకు ఇంటి దస్తావేజులను అందజేశారు. సుభాని కుటుంబం పట్ల యరపతినేని చూపిన చొరవపై మైనారిటీ సంఘాల నేతలు హర్షం వ్యక్తం చేశారు.



మాట నిలబెట్టుకున్నారు..: షేక్ ఫాతిమా

నా భర్త సుభాని చనిపోయాక పరామర్శకు వచ్చిన ఎమ్మెల్యే యరపతినేని.. ఆనాడు మాకు ఇచ్చిన భరోసాను రెండు నెలల్లో నిలబెట్టుకున్నారు. సొంతింటిని తిరిగి అప్పచెప్పడం నిజంగా ఆయ నకే సాధ్యమైంది. జీవితాంతం మా కుటుంబం ఆయనకు రుణపడి ఉంటుంది.

లంచావతారంపై..ఆరా

- ట్రెజరీ ఉద్యోగిపై రాష్ట్ర డైరెక్టర్ సీరియస్!
- వివరణ కోరతామన్న జిల్లా అధికారులు
- సమాచారం లీక్ చేశారంటూ సిబ్బందిపై సాధింపులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

తెనాలి, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): తెనాలి సబ్ ట్రెజరీ కార్యాలయంలో ఓ ఉద్యోగి లంచాల వేధింపులపై ఆ శాఖ ఉన్నతాధికారులు ఆరా తీసినట్లు సమాచారం. 'అడిగినంత ఇస్తేనే బిల్లు' శీర్షికన బుధవారం 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన కథనంపై.. రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులే సీరియస్ అయినట్లు తెలుస్తోంది. ఉన్నతాధికారే స్వయంగా తెనాలి వ్యవహారంలో వాస్తవాలపై వివరణ కోరినట్లు తెలిసింది. ఇదిట్లా ఉంటే.. జిల్లా ట్రెజరీ అధికారి చంద్రశేఖరరెడ్డిని దీనిపై ప్రశ్నిస్తే.. లంచాలకు పాల్పడిన ఉద్యోగి ఎవరనేది ఆరా తీస్తున్నామని తెలిపా రు. బాధితులెవరూ నేరుగా తమకు ఫిర్యాదు చేయలేదని, అయినా శాఖపరమైన విచారణ చేస్తున్నామని సమాధానం ఇచ్చారు. సంబంధిత ఉద్యోగికి నోటీసులు జారీ చేసి, వివరణ కోరనున్నట్లు పేర్కొన్నారు. అయితే బాధితులు ఆ ఉద్యోగి ఎవరనేది స్పష్టంగా తెలియజేస్తే.. నేరుగా విచారణకు దిగుతామని స్పష్టం చేస్తున్నారు. మరోపక్క రెవెన్యూ అధికారులు కూడా ఆ ఉద్యోగి తీరుపై మండిపడుతున్నారు. తోటి ఉద్యోగి.. కనీస కనికరం లేకుండా తమ సిబ్బంది బిల్లుల విషయంలోనే దాడుణంగా వ్యవహరించడమే కాకుండా, జిల్లా కలెక్టర్‌నే కించపరిచే విధంగా మాట్లాడితే సహించబోమంటున్నారు. దీని పై శాఖపరంగా చర్యలకు దిగుతామంటూ వారూ హెచ్చరిస్తున్నారు. అటు మున్సిపల్ సిబ్బంది కూడా తమకు ఎదురవుతున్న ఇబ్బందులను ఆ శాఖ అధికారులకు విన్నవిస్తామని, సదరు ఉద్యోగిపై చర్యలకు డిమాండ్ చేస్తామని పేర్కొంటున్నారు. ఆంధ్రజ్యోతి కథనంతో.. కార్యాలయంలోని వివరాలు బయటకు ఎలా లీకయ్యాయని చిందులు తొక్కిన సదరు ఉద్యోగులిద్దరూ.. అనుమానం ఉన్న సిబ్బందిపై ప్రత్యక్షంగానే కక్ష సాధింపులకు దిగారని ఒకరిద్దరు ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరో ఉన్నతాధికారి కూడా అతనికే మద్దతిస్తూ వారిపై చర్యలు తప్పవంటూ బహిరంగంగానే హెచ్చరించారని బాధితులు చెబుతున్నారు. పత్రికల్లో కథనాలు రావడానికి తామే కారణమంటూ కక్ష సాధింపులకు దిగితే ఉన్నతాధికారుల దగ్గరకు వెళ్తామని వారు చెబుతున్నారు.

ఆలోచింపజేసిన నాటక ప్రదర్శనలు



27వ మైలురాయి నాటకంలోని ఓ సన్నివేశం

భట్టిప్రోలు (కొల్లూరు), ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): నాటక ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. పల్లెకోనలో పరుచూరి రఘుబాబు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి మూడు నాటకాలను ప్రదర్శించారు. యంగ్ థియేటర్ ఆర్గనైజేషన్ విజయవాడ వారి '27వ మైలురాయి' నాటకం పీటీ మాధవ్ రచించగా ఆర్.వాసు దర్శకత్వం వహించారు. నిజం గెలుస్తుందన్న కథా సారాంశంతో ప్రారంభమైన నాటిక గెలుచేదంతా నిజం కాదు అనే ప్రధాన అంశంగా మైలురాయి నాటకం.. 1932లో జరిగిన యదార్థ ఘటనలు కళ్లకట్టింది. న్యాయవాదులు న్యాయం కోసం అన్న సంగతి మరిచిపోయి.. పేరుకు మాత్రమే న్యాయవాదులు అనే ఇతివృత్తంతో కూడిన ఈ నాటకం ప్రేక్షకుల ఆదరణ పొందింది. రెండవ ప్రదర్శన ఇచ్చిన.. సిరిమువ్వ కల్చరల్ హైదరాబాద్ వారి 'హక్కు' నాటికను యడారి సోమశేఖర్ రచించగా, మంజునాథ దర్శకత్వం వహించారు. సమాజంలో ఆస్తుల కోసం కుటుంబాల మధ్య జరుగుతున్న సంఘర్షణల సారాంశంగా రూపొందిన ఈ నాటిక ప్రేక్షకులను ఆలోచింపజేసింది. మూడో ప్రదర్శన అరవింద్ తాడేపల్లి వారి 'విడాకులు కావాలి' నాటికను కొత్తూరు విజయలక్ష్మి, వల్లూరు శివప్రసాద్ రచించగా, గంగోత్రి సాయి దర్శకత్వం వహించారు. నటీనటుల హావభావాలు ప్రేక్షకులను రంజింపజేశాయి. నాటక ప్రదర్శనలకు వ్యాఖ్యతగా అయినాల మల్లేశ్వరరావు వ్యవహరించారు. కళాకారులకు పరుచూరి వెంకటేశ్వరరావు, సినీనటి శివపార్వతి పారితోషికాలను అందజేశారు. వేజండ్ల బసవపున్నారావు, సాంబశివరావు, సతీష్, రామకోటేశ్వరరావు తదితరులు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

విద్య ఓ బ్రహ్మాస్త్రం..ప్రతి ఒక్కరూ చదువుకోవాలి

- వైద్య ఆరోగ్యశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎంటీ కృష్ణబాబు
- "లైఫ్ ఆఫ్ కర్మయోగీ" పుస్తకావిష్కరణ



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న వైద్య ఆరోగ్యశాఖ సెక్రటరి ఎంటీ కృష్ణబాబు

పెదకాకాని, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): ప్రతి మనిషికి విద్య ఒక బ్రహ్మాస్త్రం అని రాష్ట్ర హెల్త్ మెడికల్, ఫ్యామిలీ వెల్ఫేర్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎంటీ కృష్ణబాబు పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడితేనే జీవితంలో విజయం వరిస్తుందని ఆయన సూచించారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో విశ్రాంత ఐఏఎస్ అధికారి ఎం.గోపాలకృష్ణ రచించిన "లైఫ్ ఆఫ్ కర్మయోగీ" పుస్తక సమీక్ష చర్చ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు పుస్తక పఠనం అలవర్చుకోవాలని, సమయాన్ని సోషల్ మీడియాలో దుర్వినియోగం చేసుకోకూడదని హితోపదేశం చేశారు. ఆరు దశాబ్దాల విలువలతో కూడిన నైతిక ప్రయాణ సివిల్ సర్వెంట్ ఎం.గోపాలకృష్ణ జ్ఞాపకాలే లైఫ్ ఆఫ్ కర్మయోగీ పుస్తకమని వ్యాఖ్యానించారు. పుస్తక రచయిత ఎం.గోపాలకృష్ణ భారతదేశ వ్యాప్తంగా తన సర్వీసులో ఎదురైన అనుభవాలు విద్యార్థులతో పంచుకున్నారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి పీఎస్ విష్ణు సభాధ్యక్షత వహించారు. అతిథులుగా ఏఎన్‌యూ రెక్టార్ ఆచార్య కె.రత్నషీలామణి, ఆర్ట్స్ కామర్స్ లా కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎం.సురేష్ కుమార్, విశ్రాంత ఐజీ రవిచంద్ర పాల్గొన్నారు. ఏలూరి ఫౌండేషన్ చైర్మన్ ఏలూరి ప్రసాదరావు సమన్వయకర్తగా వ్యవహరించారు.

రాజధాని నిర్మాణంతో

భావితరాలకు బంగారు భవిష్యత్తు

- టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్



నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): రాజధాని నిర్మాణంతో భావి తరాలకు బంగారు భవిష్యత్తు ఉంటుందని టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హ యాంలో విధ్వంసానికి గురైన రాజధాని అభివృద్ధిని తిరిగి పట్టాలు ఎక్కించేందుకు కూటమి ప్రభుత్వం అమరావతి 2.0కు శ్రీకారం చుట్టిందని పే ర్కొన్నారు. రూ.65 వేల కోట్లతో.. 8,352 స్క్వేర్ కిలోమీటర్ల విస్తీర్ణంలో రాజధాని అమరావతి రూపుదిద్దుకోబోతుందని తెలిపారు. అమరావతి రాజధాని ప్రపంచం లోనే తొలి సోలార్ నగరంగా చరిత్ర సృష్టించనుందన్నారు. రాజధానిలో పునః నిర్మాణ పనులకు రూ.48,012.67 కోట్ల వ్యయం అంచనాలకు ప్రభుత్వం పరిపాలనా అనుమతులు మంజూరు చేసిందని తెలిపారు. ప్రపంచ బ్యాంకు ఏడీబీల నుంచి రూ.15 వేల కోట్ల రుణం మంజూరైందని, జర్మనీకి చెందిన డెవలప్‌మెంట్ బ్యాంక్ కేఎఫ్ డబ్ల్యూ నుంచి రూ.5 వేల కోట్లు రుణం పొందేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నాలు చేపట్టినట్లు తెలిపారు. మొత్తం రూ.15,400లు కోట్లు అమరావతి నిర్మాణానికి హడ్కో రుణ సదుపాయం కల్పించడం హర్షణీయమన్నారు. ప్రజా రాజధాని అమరావతి పూర్త యితే 175 నియోజకవర్గాల యువతకు ఉద్యోగాలు, ఉపాధి దొరుకుతాయని తెలిపారు. రాజధానిలో నిర్మాణాలు పోగా రూ.2 లక్షల కోట్లకు పైన విలువైన మిగులు భూములు ఉన్నాయని తెలిపారు. పదేళ్ల తర్వాత సైబరాబాద్ తరహాలో.. ఇక్కడా భూముల విలువ ఎకరం రూ.50 కోట్లకు చేరుతుందని పేర్కొన్నారు.

అపరాధ రుసుంతో.. సప్లిమెంటరీ ఫీజు చెల్లింపు

- రీ వెరిఫికేషన్‌కు నేటితో ఆఖరు

నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి రెగ్యులర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు ఫీజు చెల్లించాలని డీఈవో ఎల్.చంద్రకళ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మే 19 నుంచి 28వ తేదీ వరకు పరీక్షలు జరుగుతాయని, మూడు సబ్జెక్టులకు రూ.110, మించితే రూ.125 చెల్లించాలని పేర్కొన్నారు. ఫీజు చెల్లింపు గడువు బుధవారంతో ముగియడంతో.. గురువారం నుంచి పరీక్ష ముందు రోజు వరకు రూ.50 ఆలస్య రుసుముతో సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యా యులకు పరీక్ష ఫీజు చెల్లించాలని తెలిపారు. రీకౌంటింగ్ కోసం సబ్జెక్టు రూ.500లు, రీ వెరిఫికేషన్ కోసం సబ్జెక్టుకు రూ.1000లు సదరు పాఠశాలల ప్రధానోపాధ్యా యులకు గురువారం రాత్రి 11 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చునని డీఈవో తెలిపారు.

దూర విద్యలో సప్లిమెంటరీ ఫీజు ఇలా..

దూరవిద్యలో ఎస్ఎస్‌సీ, ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు ఈ నెల 19 నుంచి 24వ తేదీ వరకు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరుగుతాయని డీఈఓ ఎల్.చంద్రకళ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్ఎస్‌సీలో సబ్జెక్టుకు రూ.వంద, ఇంటర్మీడియెట్‌లో సబ్జెక్టుకు రూ.150, ప్రాక్టికల్ పరీక్షలకు రూ.వంద చొప్పున అపరాధ రుసుం లేకుండా ఫీజు చెల్లింపునకు బుధవారంతో గడువు ముగిసిందన్నారు. అపరాధ రుసుముతో సబ్జెక్టుకు రూ.25 లెక్కన గురు, శుక్రవారం, రూ.50తో మే 3 నుంచి 4వ తేదీ వరకు, తత్కాల్ రుసుం పదవ తరగతికి రూ.500, ఇంటర్మీడియెట్‌కు రూ.1000 అని తెలిపారు. ఓపె న్ స్కూల్ వెబ్‌సైట్‌లో ఫీజు చెల్లించాలని పేర్కొన్నారు. రీకౌంటింగ్ కోసం జవాబు పత్రానికి రూ.200, రీవెరిఫికేషన్‌కు రూ.1000లు ఏపీ ఆన్‌లైన్ సర్వీస్ సెంటర్ లో మత్రమే నేరుగా చెల్లించాలని తెలిపారు. డీడీ, ఇతర చెల్లింపులు అంగీకరిం చబడవని డీఈవో తెలిపారు.

ప్రత్యేక న్యాయవాది నియామకం

అమర్నాథ్‌గౌడ్ హత్య కేసులో కీలక నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం

ప్రాసిక్యూషన్ ప్రత్యేక న్యాయవాదిగా కావూరి గోపీనాథ్

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన అమర్నాథ్‌గౌడ్ హత్య కేసుకు సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రాసిక్యూషన్‌కు సహకరించడానికి హైకోర్టు న్యాయవాది కావూరి గోపీనాథ్‌ను ప్రత్యేకంగా నియమిస్తూ ప్రభుత్వం బుధవారం ఆదేశాలు జారీ చేసింది. పదో తరగతి చదువుతున్న ఉప్పాల అమర్నాథ్‌గౌడ్‌ను 2023 జూన్ 16న అతికిరాతకంగా పెట్రోలు పోసి తగలబెట్టిన ఘటన చెరుకుపల్లి మండలం రాజోలు గ్రామ పరిధిలో జరిగిన సంగతి తెలిసిందే. బాలుడి హత్యకు సంబంధించి కేసు నమోదు దగ్గర నుంచి ప్రాసిక్యూషన్ వాదనల వరకు గత ప్రభుత్వం అడుగడుగునా నిర్లక్ష్యం ప్రదర్శించింది. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి త్వరితగతిన విచారణ పూర్తి చేస్తామని వైసీపీ ప్రభుత్వం చెప్పిన మాటలు కూడా అమలుకు నోచుకోలేదు. వీటి ఫలితమే ఆ దారుణమైన కేసులో నిందితులు 45 రోజుల వ్యవధిలోనే బెయిల్‌పై బయటకు వచ్చారు. కేసు విషయంలో గత ప్రభుత్వ వైఖరిని టీడీపీ తీవ్రంగా ఆక్షేపించింది. అధికారంలోకి రాగానే బాలుడు అమర్నాథ్‌గౌడ్ కుటుంబానికి న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని ఎన్నికలకు ముందు టీడీపీ ఇచ్చిన హామీలో భాగంగా ఈ ప్రత్యేక నియామకం జరిగింది.

కులగణన ఆర్థిక సమానత్వానికి దోహదం: పెమ్మసాని

గుంటూరు, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న జనగణనలో కులగణన కార్యక్రమం వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి దోహదం చేస్తుందని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రగతికి, అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే సంకల్పానికి కులగణన ఒక మార్గదర్శిగా మారుతుందని అభిప్రాయపడ్డారు. ఎన్డీఏ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఒక గొప్ప మార్పుకు సంకేతకంగా మారు తుందని, సామాజిక అసమానతలను చెరిపివేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రాణం తీసిన రూ.3వేల అప్పు

అచ్చంపేట, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చింతపల్లి గ్రామానికి చెందిన ఎస్కే సలీం(25) బుధవారం తెల్లవారుజామున గుంటూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసుల వివరాల మేరకు.. చింతపల్లి గ్రామానికి చెందిన యువకులకు రూ.3వేలు చెల్లించలేదని సలీం సెల్ ఫోన్ తీసుకున్నారు. దీంతో నామోషీగా ఫీల్ అయిన సలీం మూడు రోజుల క్రితం ఎలుకల మందు తాగాడు. ఆసుపత్రిలో చేర్పించడంతో.. చికిత్స పొందుతూ మృతి చెందాడు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు.. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు అచ్చంపేట పోలీసులు తెలిపారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.45 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	130, 139, 150
చికెన్ విత్ స్కిన్(కిలో)	248.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	258.00

1,29,339 మిర్చి టిక్కీల విక్రయం

గుంటూరు, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు బుధవారం 1,19,395 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 1,29,339 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఏ చంద్రిక తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 42,556 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ		
334	9500	13200
నంబరు.5	10000	12500
273	10000	12400
341	10000	13300
4884	10000	11200
సూపర్10	10000	12500
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ		

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
తేజ	10000	13700
షార్క్-1	10000	12000
బ్యాడిగి 355	10000	13000
సింజెంటా బ్యాడిగి 5531	---	---
దేవనూరుడీలక్స్	10000	12600
ఆర్మూరు	9800	11200
తాలుకాయలు	4500	6500

గుంటూరు సిటీ వార్తలు

◆ గుంటూరు తూర్పు ◆ పశ్చిమ

ప్రభుత్వ అవకాశాలను ప్రజలు అందిపుచ్చుకోవాలి

● నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర



పన్ను చెల్లింపు దారులను అభినందిస్తున్న నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర

గుంటూరు కార్పొరేషన్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను ప్రజలు అందిపుచ్చుకోవాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర(నాని) కోరారు. ఈ మేరకు 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఆస్తి పన్ను ఏకమొత్తంలో చెల్లింపులు, పాత బకాయిలను చెల్లించి 50 శాతం వడ్డీ రాయితీని వినియోగించుకున్న న్యాయవాది పులివర్తి శ్రీనివాస్‌ను ఆయన అభినందించారు. పులివర్తి శ్రీనివాస్ తన వ్యక్తిగత ఆస్తులకు సంబంధించిన 10 అసెస్‌మెంట్లకు గాను రూ.1,50,000, పాత బకాయిలను చెల్లించి, సదరు రసీదులను మేయర్‌కి ఆయన ఛాంబర్‌లో బుధవారం అందజేశారు. మేయర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఆస్తి పన్నును ముందస్తుగా ఏక మొత్తంగా చెల్లించే వారికి 5 శాతం రాయితీ అవకాశాన్ని కల్పించిందని, ఇప్పటికే నగర ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ప్రభుత్వం అందించిన 5 శాతం రాయితీని వినియోగించుకున్నారన్నారు. గత ఆర్థిక సంవత్సరం బకాయిలను చెల్లించి 50 శాతం వడ్డీ రాయితీని కూడా శ్రీనివాస్ తిరిగి పొందారన్నారు. ఈ సందర్భంగా ఆయన చెల్లించిన బకాయిలకు మొత్తం రూ.20 వేల మేర రాయితీ పొందారన్నారు.

నూతన మేయర్‌కు అభినందనలు

గుంటూరు(తూర్పు), ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): నగరపాలక సంస్థ మేయర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కోవెలమూడి రవీంద్రని బుధవారం ఆయన కార్యాలయంలో బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపి ఘనంగా సత్కరించారు. కోవెలమూడి రవీంద్ర సారధ్యంలో నగరాభివృద్ధి వేగంగా జరుగుతుందని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు, నాయకులు కొత్తూరు వెంకట సుబ్బారావు, నేరెళ్ల మాధవ్‌రావు, చరక కుమార్ గౌడ్, వై వి సుబ్బారావు, వెలగలేటి గంగాధర్, పద్మనాభం, తోట శ్రీనివాస్, ఏలూరు లక్ష్మీ, మేరీ సరోజిని, నడ్డి నాగమల్లేశ్వరి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



మేయర్‌ను సత్కరిస్తున్న బీజేపీ నాయకులు

వావిలాల జీవితం నేటి నేతలకు ఆదర్శప్రాయం కావాలి

● మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్

గుంటూరు కార్పొరేషన్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): పద్మభూషణ్ అవార్డు గ్రహీత స్వాతంత్ర్య సమరయోధులు దివంగత వావిలాల గోపాలకృష్ణయ్య జీవితం నేటి రాజకీయ నాయకులకు ఆదర్శం కావాలని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ అన్నారు. జనచైతన్య వేదిక ఆధ్వర్యంలో బుధవారం వావిలాల గోపాలకృష్ణయ్య 22వ వర్ధంతిని పురస్కరించుకుని శాసనసభ్యులు 'నాడు-నేడు' అనే అంశంపై జరిగిన చర్చా గోష్టికి జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా మాణిక్య వరప్రసాద్ ప్రసంగిస్తూ వావిలాల గోపాలకృష్ణయ్య ఆంధ్ర గాంధీగా తెలుగు ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని అన్నారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ వావిలాల జీవితం అంతా పేద ప్రజల అభ్యున్నతి, సమాజ పురోగమనం కోసం కృషి చేశారన్నారు. మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు ప్రసంగిస్తూ దేశంలో ఎన్నికల ధన ప్రభావం తగ్గించడానికి దామాషా ప్రాతినిధ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలని తెలిపారు. వావిలాల గోపాలకృష్ణయ్య మనవడు వావిలాల సంస్థ సంయుక్త కార్యదర్శి, హైకోర్టు న్యాయవాది మన్నవ షోడేకర్ ప్రసంగిస్తూ వావిలాల అడుగుజాడల్లో నేటి రాజకీయ నాయకులు పయనిస్తేనే సమాజ అభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రముఖ విద్యావేత్త, ప్రొఫెసర్ డీఏఆర్ సుబ్రహ్మణ్యం ప్రసంగిస్తూ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయడంలో వావిలాల గోపాలకృష్ణయ్య కీలకమైన పాత్ర పోషించారన్నారు. ప్రముఖ విద్యావేత్త కన్నా మాస్టర్ ప్రసంగిస్తూ నేడు ఉన్న శాసనసభ్యులు వావిలాల గోపాలకృష్ణయ్యని రోల్ మోడల్‌గా తీసుకుని కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నేస్తం సహ వ్యవస్థాపకులు టీ.ధనుంజయరెడ్డి, దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపకుడు కొరివి వినయ్ కుమార్, హిందూ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ దీక్షితులు, అవగాహన సంస్థ వ్యవస్థాపకుడు కొండా శివరామిరెడ్డి, రేట్ పేయర్స్ అసోసియేషన్ ఓ.నారాయణరెడ్డి ప్రసంగించారు. చర్చ గోష్టి ప్రారంభించే ముందు వావిలాల గోపాలకృష్ణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



వావిలాల చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

7న నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశం

గుంటూరు కార్పొరేషన్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : గుంటూరు నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశాన్ని ఈనెల 7 తేదీన నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర(నాని) అధ్యక్షతన నిర్వహించనున్నట్లు కౌన్సిల్ కార్యదర్శి బొల్లినేని శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. గత నెల 25న జరగవలసిన కౌన్సిల్ సమావేశాన్ని వాయిదా వేయడం జరిగిందన్నారు. దీంతో తిరిగి ఈ సమావేశాన్ని ఏడో తేదీ నిర్వహిస్తున్నామన్నారు. నగరంలోని ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు అందరికీ సమాచారాన్ని అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు.

పాఠశాల విద్యారంగంలో అసంబద్ధాలపై ఏపీటీఎఫ్ ఆందోళన

గుంటూరు (విద్య), ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): జీఓ 117 రద్దు చేసిన ప్రభుత్వం పాఠశాల విద్యారంగంలో ప్రవేశపెట్టిన అసంబద్ధాలను సరి చేయాలని లేని పక్షంలో ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళనకు సిద్ధమవుతున్నట్లు జిల్లా అధ్యక్షుడు కే.బసవలింగారావు వెల్లడించారు. జిల్లా కోర్టు ఎదురుగా ఉన్న కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొన్ని ఉన్నత పాఠశాలల్లో 1 నుండి 10 తరగతులు నిర్వహిస్తామని చెప్పడం ఉపాధ్యాయ, విద్యార్థి లోకాన్ని మోసం చేయడమేనన్నారు. ప్రాథమిక పాఠశాలలో మాతృభాష మాధ్యమాన్ని ప్రవేశ పెట్టాలని, ఉపాధ్యాయ సంఘాల సూచనలు పరిగణనలోకి తీసుకోకుండా విద్యాశాఖ ఏకపక్ష నిర్ణయాలకు వ్యతిరేకంగా మే 5వ తేదీ పాత తాలుకా కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు, మే 9వ తేదీన జిల్లా కేంద్రంలో ధర్నా, మే 14న విజయవాడలో రాష్ట్ర స్థాయి ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖాలీద్, జిల్లా ఉపాధ్యక్షుడు పి.లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి ఎస్ఎస్ఎన్ మూర్తి, జి.దాస్, జిల్లా కౌన్సిలర్లు పి.శివరామకృష్ణ, చక్కా వెంకటేశ్వర్లు, గురుమూర్తి, జహంగీర్, షూకూర్, మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బసవలింగారావు

అసోసియేషన్‌కు కార్యాలయం కేటాయింపుపై

ఆరోగ్య శాఖలో రగడ

● తెలుగుదేశం అనుబంధ ఉద్యోగ సంఘానికి మొండి చెయ్యి
● వెంకట్రామిరెడ్డి అండదండలు ఉన్న వారికి అవకాశం
● ప్రభుత్వానికి తెలుగునాడు మెడికల్, హెల్త్ యూనియన్ ఫిర్యాదు



జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో గతంలో తెలుగునాడు యూనియన్‌కు కేటాయించిన కార్యాలయం

గుంటూరు సిటీ, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : గుంటూరు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖలో కొత్త వివాదం తెరపైకి వచ్చింది. ఉద్యోగ సంఘాలకు కార్యాలయం కేటాయించే విషయంలో జిల్లా అధికారులు చూపిన చొరవ గొడవకు కారణంగా మారింది. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఒక గదిని అసోసియేషన్ కొరకు కేటాయించాలని తెలుగుదేశం పార్టీ అనుబంధ సంస్థ అయిన తెలుగు నాడు మెడికల్, హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ గత కొన్ని రోజులుగా కోరుతూ ఉన్నారు. గతంలో ఇదే యూనియన్‌కు కేటాయించిన కార్యాలయంలో తిరిగి కార్యకలాపాలు సాగించుకుంటామని యూనియన్ జిల్లా అధ్యక్షుడు మాదల అప్పారావు నేతృత్వంలో పలువురు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణికి వినతి పత్రం కూడా అందజేశారు. ఇదే విషయంలో తెలుగుదేశం పార్టీకి చెందిన ముఖ్య నేతలు ఒకరిద్దరు జిల్లా అధికారికి తగిన సూచనలు చేసినట్లు సమాచారం. తెలుగునాడు యూనియన్ నాయకులు వారి ప్రయత్నంలో ఉండగానే జిల్లా అధికారి కార్యాలయం కోసం వేరే యూనియన్‌కు గదిని కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంకటరామిరెడ్డితో అంటకాగిన యూనియన్ కు కార్యాలయంలో గదిని కేటాయించారని తెలుగునాడు యూనియన్ నాయకులు ఆరోపిస్తున్నారు. ఈ సందర్భంగా తెలుగు నాడు మెడికల్, హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మలినేని భానుమూర్తి మాట్లాడుతూ ఆరోగ్య శాఖలో ఏమి జరుగుతుందో అర్థం కావడం లేదని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత కూడా వైసీపీకి అనుకూలంగా నిర్ణయాలు వెలువడుతున్నాయన్నారు. గతంలో తాము బాగు చేయించుకొని యూనియన్ కార్యకలాపాలు కోసం వాడుకున్న గదిని వేరే వారికి ఎలా కేటాయిస్తారని ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో తెలుగుదేశం పార్టీ జిల్లా నేతలు కూడా జోక్యం చేసుకోవాలని అన్నారు. ఇదే విషయంపై ప్రభుత్వానికి కూడా ఫిర్యాదు చేస్తామని చెప్పారు.

బాల్య వివాహాలు చేస్తే రెండేళ్ళ జైలు

గుంటూరు, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : బాల్య వివాహాలు చేస్తే రెండేళ్ళ జైలు, లక్ష రూపాయలు జరిమాన విధిస్తారని జిల్లా బాలల రక్షణ అధికారి సిహెచ్ విజయకుమార్ హెచ్చరించారు. బాల్య వివాహ ముక్తభారత్ కార్యక్రమంలో భాగంగా బుధవారం అక్షయ తృతీయ సందర్భంగా బాల్యవివాహాలు సామూహికంగా కానీ లేదా వ్యక్తిగతంగా చేయటానికి అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. ఈ మేరకు బుధవారం మహిళా ప్రాంగణంలో బాల్య వివాహ వ్యతిరేక కార్యక్రమం జరిగింది. బాల్య వివాహ వ్యతిరేక ఉద్యమంలో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ, క్రాఫ్ ఆధ్వర్యంలో 18 సంవత్సరాలు నిండకుండా ఆడపిల్లకి, 21 సంవత్సరాలు నిండకుండా మగ పిల్లలకి పెళ్లి చేయడం చట్టరీత్యా నేరం అన్నారు. ఆ విధంగా బాలలకు ఎవరైనా పెళ్లి చేసినట్లయితే పెళ్లి జరిపించే పూజారులు, ముల్లాలు, పాస్టర్లకు, వివాహం జరిపించే మత పెద్దలకు కూడా బాల్య వివాహ నిరోధక చట్ట ప్రకారం రెండు సంవత్సరాల జైలు శిక్ష, రూ.లక్ష జరిమానా విధించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా బాలల రక్షణ అధికారి సీహెచ్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో బాల్య వివాహ వ్యతిరేక ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు, మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది, జిల్లా బాలల సంక్షేమ శాఖ సిబ్బంది, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది, వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది, క్రాఫ్ జిల్లా సమన్వయకర్త కోలా సమీర్ కుమార్ పాల్గొన్నారు.

డాక్టర్ 'జాస్తి' కి దేశ్ రత్న పురస్కారం

గుంటూరు సిటీ, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల సమస్యలపై అలుపులేని పోరాటం చేస్తున్న అఖిల భారత పంచాయతీ పరిషత్ (ఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు అత్యంత ప్రతిష్ఠాత్మకమైన దేశ్ రత్న పురస్కారం అందుకున్నారు. బుధవారం ఢిల్లీలోని మండి హౌస్ వద్ద కామాని ఆడిటోరియం లో ప్రత్యేక కార్యక్రమంలో ఉత్తరప్రదేశ్ కార్మిక శాఖ మంత్రి రఘురాజ్ సింగ్ చేతుల మీదగా జాస్తి ఈ పురస్కారం అందుకున్నారు. దేశంలోని ఆర్మీ అధికారులు, ఆర్మీ జవాన్లు, ప్రముఖ సామాజిక సేవతత్పరులను, వివిధ రంగాల్లో ప్రముఖులను దేశ్ రత్న అవార్డులకు ఎంపిక చేశారు. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ నుంచి డాక్టర్ జాస్తి వీరాంజనేయులును ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మూ కాశ్మీర్ పర్యాటక శాఖ కార్యదర్శి కమిషనర్ యశ ముద్దుగల్, బాలీవుడ్ నటులు సురేంద్ర పాల్ సింగ్, ముస్తాక్ ఖాన్, భారతీయ జనతా పార్టీ మాజీ జాతీయ ఉపాధ్యక్షులు శ్యామ్ జాజు, మోహిత్ నారాయణ, సుమిత్ తదితరులు పాల్గొన్నారు.



సీహెచ్ మస్తానయ్యకు అభినంద సత్కారం చేస్తున్న విశ్వయోగీ విశ్వంజీమహరాజ్ తదితరులు

సీహెచ్ మస్తానయ్యకు అభినందన సత్కారం

గుంటూరు(తూర్పు), ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయప్రాంగణం అన్నమయ్య కళావేదికపై ఆలయ కమిటీ అధ్యక్షుడు, ఆధ్యాత్మికవేత్త, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నుంచి కళారత్న పురస్కారం అందుకున్న సీహెచ్ మస్తానయ్యకు బుధవారం అభినంద సత్కార సభ జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు ప్రముఖ వ్యాపారవేత్త మర్రెడ్డి రామకృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. అతిథులుగా విశ్వయోగీ విశ్వంజీమహరాజ్, ఆధ్యాత్మికవేత్త సముద్రాల రామానుజాచార్యులు, ఆధ్యాత్మికవేత్త గుదిమెళ్ళ శ్రీకూర్మనాథస్వామి, ఆలయ ఉపాధ్యక్షుడు లంకా విజయబాబు, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి బొర్రా ఉమామహేశ్వరరావు, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు, విద్యావేత్త నూతలపాటి తిరుపతయ్య పాల్గొని మస్తానయ్యను ఘనంగా సత్కరించారు.

ఆర్థిక ప్రయోజనం చేకూర్చేలా మోదీ పర్యటన ఉండాలి

● సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్



మాట్లాడుతున్న జంగాల అజయ్‌కుమార్

గుంటూరు(తూర్పు), ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): అమరావతి రాజధాని నిర్మాణ పనులను పునఃప్రారంభించేందుకు మే 2న అమరావతి రానున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి ఆర్థిక ప్రయోజనం చేకూర్చేలా ఉండాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్ అన్నారు. స్థానిక మల్లయ్య లింగం భవన్లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో మోదీ వచ్చి చారెడు మట్టి, చెంబుడు నీళ్ల తప్పా ఆయన రాజధాని నిర్మాణానికి ఒరగబెట్టింది ఏమిలేదన్నారు. ఈసారైన అమరావతి రాజధానికి సరిపడ నిధులు కేటాయించాలని, విశాఖ రైల్వే జోన్‌కు తోడ్పాటు అందించాలని, కడపలో స్టీల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు పూనుకోవాలని కోరారు.


8వ రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్షలు

గుంటూరు(తూర్పు), ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): నగరంలో క్రైస్తవులకు సమాధుల కోసం స్థలాలను కేటాయించాలని, ప్రవీణ్ మృతిపై సీబీఐచే విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట క్రైస్తవ సంఘ నాయకులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం నాటికి 8వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలకు పల్నాడు జిల్లా ఇమ్మానియేల్ మినిస్ట్రీస్ అధ్యక్షుడు ఇమ్మానియేల్, ఏఈఎల్‌సీ చర్చి గురుమండల పాస్టర్ జీవరత్నం సంఘీభావం తెలిపి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గోళ్ళమూడి రాజసుందరంబాబు, మద్దు ప్రేమ జ్యోతి బాబు, గద్దె రత్నశ్రీ పాల్గొన్నారు.

నేడు కుటుంబ ఆశీర్వాదపు సభ

గుంటూరు(తూర్పు), ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): స్థానిక నల్లపాడు, మెట్టు మల్లారెడ్డి ప్రాంగణంలో గురువారం సాయంత్రం కుటుంబ ఆశీర్వాదపు సభ జరుగుతుందని కృపా మినిస్ట్రీస్ అధ్యక్షుడు బ్రదర్ మాథ్యూస్ తెలిపారు. 2008 నుంచి ప్రతి ఏడాది మే 1న కుటుంబాల సంక్షేమం కొరకు ప్రత్యేక సభ నిర్వహిస్తున్నామని, అందులో భాగంగానే ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. సభలో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

వైభవంగా అమ్మవారికి కుంకుమార్చన



అమ్మవారికి కుంకుమార్చన పూజ

గుంటూరు(తూర్పు), ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): స్థానిక శారదా కాలనీ, 27వ లైన్లో కొలువైన శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి 31వ వార్షిక మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం అమ్మవారికి సుప్రభాత సేవ, గణపతిపూజ తదితర సేవలు జరిగాయి. అనంతరం లలితాదేవి సహస్ర నామాలతో అమ్మవారికి కుంకుమార్చన భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సాయంత్రం పూలమాలలతో అలంకరించిన రథంలో అమ్మవారిని అధిష్ఠించి మంగళ వాయిద్యాలు, డప్పు వాయిద్యాలు, కోలాట ప్రదర్శన మధ్య నగర వీధులలో రథోత్సవం నిర్వహించారు. ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలను గావించారు. ఉత్సవాలను కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

వైభవంగా శ్రీవారి కల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు, పాల్గొన్న దంపతులు

గుంటూరు(తూర్పు), ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): స్థానిక బృందావన గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికపై బుధవారం అక్షయ తిధి సందర్భంగా లోక కల్యాణం కాంక్షిస్తూ మర్రెడ్డి రామకృష్ణారెడ్డి మృదుల దంపతులు, బొల్లేపల్లి సత్యనారాయణ, లలితాంబ దంపతులు, ఆలయ పాలకమండలి సహకారంతో శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం కనుల పండువగా జరిగింది. తిరుపతి బ్రహ్మోత్సవ వ్యాఖ్యాత నారాయణం ప్రసాదాచార్యుల వారి విశేష వ్యాఖ్యానంతో ఆలయ అర్చకులు పరుచూరి మాధవస్వామి, పరాశరం కృష్ణకిషోర్ బృందం నిర్వహణలో బృందావన శ్రీనివాసుని కల్యాణం నిర్వహించారు. తొలుత రాష్ట్ర ప్రభుత్వ హంస, కళారత్న పురస్కారం అందుకున్న ఆలయ పాలకమండలి అధ్యక్షుడు సీహెచ్ మస్తానయ్యను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో శ్రీహరిబాబు బృందంచే అన్నమయ్య సంకీర్తనల గానం, కోలాటం, తాళంభజన వంటి అనేక కార్యక్రమాలతో ప్రాంగణం కిక్కిరిసిన భక్తులతో కళకళలాడింది.

ఘనంగా మహాత్మ బసవేశ్వరుడు జయంతి

గుంటూరు(తూర్పు), ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): కలెక్టరేట్ శంకరన్ సమావేశ మందిరంలో స్టెప్ ఆధ్వర్యంలో మహాత్మ బసవేశ్వరుడి జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జంగమ కుల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు యూఎంవీ నాగలింగం హాజరై బసవేశ్వరుడి చిత్రపటానికి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. హైందవ మతాన్ని సంస్కరించిన వారిలో మహాత్మ బసవేశ్వరుడు ఒకరని, స్థానిక భాషలో కవిత్వం రచించారని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో పూర్ణచంద్రరావు, ఏ సెక్షన్ పర్యవేక్షకులు శివ సుబ్రహ్మణ్యం, స్టెప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వృత్తి పట్ల అంకితభావం కలిగిన జోసఫ్ కెనడి

● జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా

గుంటూరు సిటీ, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): వృత్తి పట్ల అంకితభావం, ఇచ్చిన పనిని బాధ్యతతో నెరవేర్చి మంచి పేరు తెచ్చుకున్న జోసఫ్ కెనడి శేష జీవితాన్ని ఆనందమయంతో గడపాలని ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా ఆకాంక్షించారు. గుంటూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన సూర్యపాగ జోసఫ్ కెనడికి బుధవారం జరిగిన వీడ్కోలు అభినందన సభలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమావేశానికి పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘ రాష్ట్ర నాయకుడు డాక్టర్ కూచిపూడి మోహన్‌రావు అధ్యక్షత వహించారు. మరో అతిథి డిప్యూటీ సీఈవో చొప్ప ర కృష్ణ మాట్లాడుతూ 36 సంవత్సరాలు సుదీర్ఘంగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించారని ప్రశంసించారు. ఎకౌంట్స్ ఆఫీసర్ పుల్లగూర శామ్యూల్ పాల్ మాట్లాడుతూ మంచికి మారుపేరుగా ఉద్యోగులలో మంచి పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. ఏవో రత్నబాబు, ఉద్యోగులు నాగభూషణం, శ్రీనివాసరావు, జిలాని, సుబ్బారావు సహచర ఉద్యోగులు బంధుమిత్రులు మాట్లాడారు. కెనడి, లక్ష్మీప్రసన్న దంపతులను పూలమాలలు శాలువాలు బొకేలతో ఉద్యోగులు బంధుమిత్రులు ఘనంగా సత్కరించారు.

నరసింహారావు సేవలు ఎనలేనివి

● రాష్ట్ర పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ దామోదర నాయుడు

గుంటూరు సిటీ, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): గుంటూరు జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిగా పనిచేసి ఉద్యోగ విరమణ చేస్తున్న ఓ నరసింహారావు సేవలు ఎనలేనివని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ డాక్టర్ టి.దామోదర నాయుడు అన్నారు. గుంటూరులో బుధవారం జరిగిన జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఓ నరసింహారావు పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సుదీర్ఘ కాలం ఉమ్మడి రాష్ట్రంలోని ఆయా ప్రాంతాల్లో పనిచేసినా ఏ విధమైన రిమార్కు లేని వ్యక్తిగా నరసింహారావు ఉద్యోగ విరమణ చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గతంలో గుంటూరు జిల్లాలో పని చేసి ఉద్యోగ విరమణ పొందిన జిల్లా అధికారులు, డిప్యూటీ డైరెక్టర్‌లు, పశు వైద్యాధికారులు పాల్గొన్నారు.

డాక్టర్ సత్యనారాయణకు బాధ్యతలు

జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిగా ప్రస్తుత డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ కేవీ సత్యనారాయణ అదనపు బాధ్యతలు స్వీకరించారు. పూర్తి స్థాయి అధికారి నియమితులయ్యే వరకు డాక్టర్ సత్యనారాయణ ఇన్‌చార్జి గా బాధ్యతలు నిర్వహించనున్నారు.



కూటమి నేతల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నసీర్

అమరావతి పునఃశంకుస్థాపనకు అందరూ అతిథులే!

● గుంటూరు తూర్పు నుంచి 30 వేల మంది సిద్ధం
● కూటమి నాయకుల సమావేశంలో ఎమ్మెల్యే నసీర్

గుంటూరు, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): అమరావతి పునఃశంకుస్థాపన అపూర్వ ఘట్టం రాష్ట్ర ప్రజలకు పెద్ద పండుగని, ఈ కార్యక్రమానికి అందరూ అతిథులేనని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. ప్రధాని మోదీ చేతులమీదుగా జరిగే రాజధాని నిర్మాణ పనుల పునఃప్రారంభ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకుగాను గుంటూరు తూర్పు నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే నసీర్ బుధవారం టీడీపీ తూర్పు కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయన మాట్లాడుతూ రాజధాని అమరావతి నిర్మాణంలో గుంటూరు కీలకపాత్ర వహించనుందని చెప్పారు. మే 2న జరిగే శంకుస్థాపన కార్యక్రమానికి గుంటూరు తూర్పు నియోజకవర్గం నుంచి 30 వేల మందిపైగా తరలి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమాల్లో పాల్గొనే వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా సదుపాయాలు కల్పించనున్నామని చెప్పారు. మంచినీరు, మజ్జిగ, ఆహారం వంటి సదుపాయాలు కల్పించాలని నేతలకు సూచించారు. గుంటూరు తూర్పు నియోజకవర్గం నుంచి వాహనాలు సిద్ధం చేశామని చెప్పారు. రాష్ట్ర చరిత్రలోనే ప్రముఖంగా చేపట్టిన ఈ కార్యక్రమం ఒక సువర్ణ లిఖితమవుతుందని ఎమ్మెల్యే నసీర్ చెప్పారు.

జగన్‌ది శవ రాజకీయమే.. సేవా రాజకీయం కాదు

● ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహన కృష్ణ

గుంటూరు, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): జగన్‌ది శవ రాజకీయమే తప్ప సేవా రాజకీయం కాదని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ అన్నారు. సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం పరిసరాల్లో గోడ కూలిన ఘటనపై బుధవారం ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దుర్ఘటనలో ఎనిమిది మంది భక్తులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని, బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం అర్ధరాత్రి సింహాచలంలో వర్షం బీభత్సం సృష్టించిందని, ఏడాదికోసారి చందనోత్సవం రోజు లభించే నిజరూప దర్శనం కోసం వేచి వున్న భక్తుల ఆనందాన్ని ఆవిరి చేస్తూ, గోడ కూలి ప్రాణాలను బలిగొనడం అత్యంత బాధాకరమన్నారు. భక్తుల ప్రాణాలు పోయినప్పుడు కూడా మౌనం పాటించలేని జగన్ వికృత రాజకీయం చూస్తుంటే భయం వేస్తోందన్నారు. ప్రకృతి విపత్తుల వంటి విషాద ఘటనలను కూడా రాజకీయం చేయడం వైసీపీకి అలవాటుగా మారిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

రాజధాని పునర్నిర్మాణంతో బంగారు భవిష్యత్

● ఏపీఐడీసీ దేగల ప్రభాకర్



దేగల ప్రభాకర్

గుంటూరు, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతి పునర్నిర్మాణంతో భావితరాలకు బంగారు భవిష్యత్తు ఉంటుందని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రీయల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దేగల ప్రభాకర్ అన్నారు. పార్టీ నగర కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో విధ్వంసానికి గురైన అమరావతి అభివృద్ధిని తిరిగి పట్టాలు ఎక్కించేందుకు కూటమి ప్రభుత్వం అమరావతికి శ్రీకారం చుట్టిందని ఆయన అన్నారు. మే 2న ప్రధాని నరేంద్ర మోదీ చేతులమీదుగా జరిగే అమరావతి నిర్మాణ పనుల పునఃప్రారంభోత్సవ కార్యక్రమంలో అన్ని ప్రాంతాల ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అందరి రాజధానిగా అమరావతి నిర్మాణం సాగుతుందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజధాని పనులు పరుగులు పెడుతున్నాయన్నారు. ప్రపంచబ్యాంకు, ఏడీబీల నుంచి రుణం మంజూరైందన్నారు. జర్మనీకి చెందిన డెవలప్‌మెంట్ బ్యాంకు కేఎఫ్‌డబ్ల్యూ నుంచి రుణం పొందేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు. రాజధాని అమరావతి పూర్తయితే 175 నియోజకవర్గాల యువతకు ఉద్యోగాలు, ఉపాధి దొరుకుతుందన్నారు. పదేళ్ల తరవాత సైబరాబాద్ వద్ద పెరిగినట్లు ఇక్కడ భూములు విలువ పెరు గు తుందన్నారు. అమరావతి ప్రపంచంలోనే తొలి సోలార్ నగరంగా చరిత్ర సృష్టిం చనుందని, అమరావతి నగర విద్యుత్ అవసరాల నిమిత్తం 2,700 మెగావాట్ల గ్రీన్ ఎనర్జీని వినియోగించుకునేలా ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేసిందన్నారు.

చంద్రబాబు, పవన్ నేతృత్వంలో అమరావతి అభివృద్ధి

గుంటూరు, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ఐదేళ్ల వైసీపీ పాలనలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన రాష్ట్ర రాజధాని అమరావతి.. ప్రధాని మోదీ సహకారంతో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ల నేతృత్వంలో అజరామర అభివృద్ధి దిశగా అడుగులేస్తుందని జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ల హరి అన్నారు. శ్రీనివాసరావుతోటలో బుధవారం జరిగిన కార్యక్రమంలో కూటమి నేతలతో కలసి 'హలో ఏపీ.. ఛలో అమరావతి' పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. మోదీ సభకు సంబంధించిన ఆహ్వాన ప్రతులను ప్రజలకు అందించారు. ఆళ్ల హరి మాట్లాడుతూ ప్రతి ఆంధ్రుడు గర్వపడేలా రాజధాని అమరావతిని అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కూటమి నేతలు షేక్ మొహబూబ్ బాషా, కోలా ఆంజనేయులు, వడ్డే సుబ్బారావు, నండూరి స్వామి, పసుపులేటి నరసింహారావు, ఇల్లా శేషు, పోతురాజు, జక్కా రాఘవులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మే నెలలో మూడు రోజుల పాటు పెన్షన్ల పంపిణీ

గుంటూరు సిటీ, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): గుంటూరు జిల్లాలో ఎన్ టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం మే నెలలో మూడు రోజుల పాటు కొనసాగుతుందని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పీడీ టీవీ విజయలక్ష్మి బుధవారం తెలిపారు. మే 2వ తేదీన జిల్లాలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన ఉన్నందున సచివాలయ సిబ్బందికి డ్యూటీలు వేయటం జరిందన్నారు. అందువల్ల మే 1, 2, 3 తేదీలలో పెన్షన్లు అందజేస్తామని వెల్లడించారు. జిల్లాలోని పెన్షన్‌దారులు ఆందోళన చెందకుండా కేటాయించిన మూడు రోజుల్లో పెన్షన్లు తీసుకోవచ్చునని చెప్పారు.

ఫలించని.. ఈ-శ్రమ్



పథకాలు ప్రారంభించడమే కాదు.. వాటి అమలుకు ఆర్థిక దన్ను ప్రభుత్వాలు అందించాలి. ఫలాలు లబ్ధిదారులకు అందాయో..లేదోనని పర్యవేక్షించాలి. లేకుంటే అవి ఎలా నిరర్థకమవుతాయో.. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ-శ్రమ్ పథకం అందుకు ప్రత్యక్ష నిదర్శనం. కరోనా కల్లోలంలో విలవిల్లాడి పోయిన అసంఘటిత కార్మికుల దుస్థితిని చూసి.. వారిని సంఘటితంగా అభివృద్ధి చేసేందుకు ఈ-శ్రమ్ పోర్టల్‌ను తీసుకొచ్చింది. కార్మికుల వివరాలు అందులో పొందుపరిచి.. వారికి అన్ని ప్రయోజనాలు లభించేలా పథకం ప్రారంభమైన.. నాలుగేళ్లకు లబ్ధి పొందింది ఉమ్మడి ఉంటూరు జిల్లాలో ఇద్దరే అంటే.. పరిస్థితి అర్థమవుతుంది. దీంతో అసంఘటిత కార్మికులు కూడా.. ఈ పథకంపై నిరాసక్తత వ్యక్తపరుస్తున్నారు... మేడే సందర్భంగా విఫలమైన.. ఈ-శ్రమ్ పథకంపై ప్రత్యేక కథనం.

నేడు మేడే సందర్భంగా ప్రత్యేక కథనం..

గుంటూరు, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): అసంఘటిత రంగ కార్మికులకు అండగా నిలవడం కోసం రూపొందించిన 'ఈ- శ్రమ్' పథకం కేవలం ప్రచారానికే పరిమితమైపోయింది. కరోనా కాలంలో ఎలాంటి భద్రత లేని కార్మికుల కోసం ప్రారంభించిన పథకం ఆచరణలో పూర్తిగా విఫలమయిందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2021 ఆగస్టులో కేంద్ర ప్రభుత్వం ఈ- శ్రామిక్ పోర్ట ల్‌ను అట్టహాసంగా ప్రారంభించి, ఆ తర్వాత పట్టించుకోక పోవడంతో పథకం పూర్తిగా నీరుగారిపోయింది.

కార్డు ప్రయోజనాలు..

కరోనా లాక్‌డౌన్ పరిస్థితుల అనంతరం.. 2021 ఆగస్టులో కేంద్ర ప్రభుత్వం ఈ- శ్రామిక్ పోర్టల్ ద్వారా 'ఈ- శ్రమ్' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రావిడెంట్ ఫండ్, ఇన్సూరెన్స్, గ్రాట్యూటీ వంటి సదుపాయాలు లేని అసంఘటిత కార్మికుల భవిష్యత్తు భద్రత కోసం ఈ పథ కాన్ని రూపొందించింది. కార్మికుల వివరాలను సేకరించి ఈ- శ్రామిక్ పోర్టల్లో అప్‌లోడ్ చేసి వారికి 'ఈ- శ్రమ్' గుర్తింపు కార్డులు ఇచ్చారు. ఈ కార్డు తీసుకున్న కార్మికులకు సంఘటితరంగ కార్మికులతో సమానంగా ప్రయోజనాలు కల్పిస్తామని చెప్పారు.

- కార్మికులు ప్రమాదానికి గురై పాక్షిక దివ్యాంగులుగా మారితే కేంద్ర ప్రభుత్వం రూ. లక్ష చెల్లిస్తుంది.
- శాశ్వత వైకల్యం లేదా మరణం సంభవిస్తే కార్మికుడి కుటుంబానికి రూ.2 లక్షలు బీమా కవరేజీ వస్తుంది.
- ఇన్సూరెన్సు మాత్రమే కాకుండా, పిల్లలకు ఉచితంగా సైకిళ్లు, పనిముట్లు, కుట్టు మిషన్లు ఇతర ఆర్థిక సహకరం అందిస్తుంది.

వీరంతా అర్హులే

ఈ- శ్రమ్ కింద అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికులంతా అర్హులే. 16 నుంచి 59 ఏళ్లలోపు ఉంటేనే ఈ పథకం పరిధిలోకి వస్తారు. పరిశ్రమల్లో దిన కూలీలు, భవన నిర్మాణ కార్మికులు, సున్నం, ఇటుక బట్టీల కార్మికులు, కార్పెంటర్లు, పెయింటర్లు, వీధి వ్యాపారులు, వ్యవసాయ కూలీలు, కల్లుగీత కార్మికులు, మత్స్యకారులు, చేనేత కార్మికులు, టైలర్లు, మెకానిక్‌లు సహా పీఎఫ్, ఈఎస్ఐ, ఆదాయపు పన్ను చెల్లించని, రేషన్ కార్డుదారులు అర్హులు.

- అసంఘటిత కార్మికులకు అక్కరకురాని కార్డులు
- కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతో పరిష్కారం కాని క్లెయిములు
- ప్రీమియం చెల్లించకపోవడంతో స్కీమ్ నిరుపయోగం
- గడిచిన నాలుగేళ్లలో 2 వేలకు పైగా క్లెయిములు
- పరిష్కారానికి నోచుకుంది 2 మాత్రమే!
- జిల్లాలో అర్హులైన లబ్ధిదారులు 20 లక్షలకు పైమాటే
- 'ఈ- శ్రమ్' కార్డులు పొందింది 2.20 లక్షల మందే..



అక్కరకురాని కార్డులు, అనాసక్తి

అధికారిక లెక్కల ప్రకారం ఉమ్మడి గుంటూరు జిల్లాలో 20 లక్షల మంది అసంఘటితరంగ కార్మికులు ఉంటారని అంచనా. అందులో 15 శాతం మందికి కూడా ఈ- శ్రమ్ కార్డులు లేవు. జిల్లా వ్యాప్తంగా 2.20 లక్షల మందికి మాత్రమే ఈ కార్డులు ఉన్నాయి. మిగిలినవారు కార్డులు తీసుకునేందుకు అనాసక్తి చూపుతున్నారు. అందుకు కారణం గడిచిన నాలుగేళ్లలో ఈ-శ్రమ్ క్లెయిమ్‌లు ఒక్కటి కూడా పరిష్కారం కాకపోవడమేనని తెలుస్తోంది. 2021 నుంచి ఇప్పటి వరకూ జిల్లా కార్మిక శాఖకు 2 వేలకు పైగా క్లెయిమ్‌లు రాగా, అందులో కేవలం 2 మాత్రమే పరిష్కారమై, ఇద్దరికి మాత్రమే ప్రయోజనం దక్కినట్లు తెలుస్తోంది. 2022 మార్చిలోపు దరఖాస్తు చేసుకున్న వారిలో ఆ ఇద్దరికి తప్ప ఎవరికీ ప్రయోజనాలు దక్కలేదని కార్మికులు అంటున్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ స్కీంకు చెల్లించాల్సిన ప్రీమియం చెల్లించకపోవడంతో పథకం నిరర్థకమైపోయిందని వారు వాపోతున్నారు. ప్రభుత్వం వైపు నుంచి సహాయం రాకపోగా ఈ- శ్రమ్ కార్డు దరఖాస్తు కోసం తమ సొంత డబ్బే ఖర్చు చేయాల్సి వస్తోందని, ప్రయోజనం లేని పథకం కోసం ఖర్చు చేయడం ఎందుకని పెదవి విరుస్తున్నారు. ఇదిలా ఉండగా తక్షణమే ఈ- శ్రమ్ క్లెయిములను పరిష్కరిం చాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.



దరఖాస్తు ఇలా

అర్హులైనవారు 'ఈ-శ్రమ్' కార్డుకోసం 'ఈశ్రమ్.జీఓవీ.ఇన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. లేదంటే సమీపంలో ఉన్న మీ-సేవ కేంద్రాల్లో అయినా దరఖాస్తు చేసుకోవచ్చు. ఆధార్ కార్డుతో లింకైన మొబైల్ నంబరుతో పేరును రిజిష్టర్ చేసుకోవాలి. మొబైల్‌కు వచ్చిన ఓటీపీని నమోదు చేసి లాగిన్ అవ్వాలి. అనంతరం అడ్రస్, విద్యార్హతలు ఇతర వివరాలు నమోదు చేయాలి. ఏ పనిలో నైపుణ్యం ఉంది. పని స్వభావంతో పాటు బ్యాంకు అకౌంట్ వివరాలు నమోదు చేయాలి. ఆ తర్వాత మొబైల్ ఓటీపీని నమోదు చేస్తే ధ్రువీకరణ ప్రక్రియ పూర్తవుతుంది.

కార్మికులపై కేంద్రం చిన్నచూపు

ఈ- శ్రమ్ పథకాన్ని ప్రారంభించి నాలుగేళ్లయినా ఇప్పటి వరకూ ఒక్క క్లెయిమ్ కూడా పరిష్కారం కాలేదు. అందువల్ల కార్మికులు ఈ- శ్రమ్ కార్డులంటేనే అయిష్టంగా ఉన్నారు. ఈ శ్రమ్ కార్డులు కార్మికులకు ఎలాంటి భరోసా ఇవ్వలేకపోతున్నాయి. కార్మికుల పట్ల కేంద్ర ప్రభుత్వ చిన్నచూపుకు ఇది నిదర్శనం.

-దండా లక్ష్మీ నారాయణ, సీఐటీయూ

ప్రశాంతంగా 'పాలిసెట్'

● పరీక్షకు 84శాతం మంది విద్యార్థుల హాజరు

గుంటూరు (విద్య) ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశం కోసం సాంకేతిక విద్యాశాఖ బుధవారం నిర్వహించిన పాలిసెట్ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. పరీక్షకు నగరంలో మొత్తం 11 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కో-ఆర్డినేటర్, ఎంబీ టీఎస్ కళాశాల ప్రిన్సిపల్ శేఖర్‌బాబు తెలిపారు. 4,055 విద్యార్థులకు గాను 3,408 మంది హాజరయ్యారని వెల్లడించారు. పరీక్ష ఉదయం 11 నుంచి ఒంటిగంట వరకు నిర్వహించారు. గంట ముందే పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు చేరుకున్నారు. డిస్‌ప్లే బోర్డుల్లో నంబరు పరిశీలించుకుని కేం ద్రాల్లోకి వెళ్లారు. అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా భద్రతా ఏర్పాట్లు చేసినట్లు కో-ఆర్డినేటర్ వెల్లడించారు.



పరీక్ష కేంద్రంలోకి పరిగెడుతున్న విద్యార్థులు



పరీక్షలు పరీక్షలు రాసి బయటకు వస్తున్న విద్యార్థులు.

భోక్తల అక్రమాలపై.. నివేదిక సిద్ధం

- పొన్నూరు పట్టణంలోని ఆలయాల విరాళాల్లో మాయ
- వైసీపీ హాయంలో వంద కిలోల ఇత్తడి మాయం
- ఎమ్మెల్యే ధూళిపాళ్ల లేఖతో..దేవదాయ అధికారుల విచారణ
- సమగ్ర విచారణ అనంతరం చర్యలు

పొన్నూరుటౌన్, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): పొన్నూరు పట్టణంలో ప్రసిద్ధి చెందిన సహస్ర లింగేశ్వర, వీరాంజనేయ స్వామి ఆలయాల్లో గత ఆరేళ్లలో జరిగిన అక్రమాలపై నివేదిక దేవదాయశాఖ ఉన్నతాధికారులకు చేరింది. ఈ పుణ్యక్షేత్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాల పేరిట అక్రమాలు చోటుచేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆలయంలో ఆగమ శాస్త్రానికి విరుద్ధంగా పలు చోట్ల ఐరన్ షెడ్లను గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నిర్మించారు. ఈ నిర్మాణాలకు భక్తుల నుంచి కొందరు ఆలయ సిబ్బంది అనధికారికంగా విరాళాలు వసూలు చేయడమే కాకుండా.. ఆ నగదు ఆలయానికి జమ చేయకుండా సొంతానికి వినియోగించుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. కొందరు సిబ్బంది, ఉద్యోగులు ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నామనే పేరుతో భక్తుల నుంచి భారీగా విరాళాలు దండుకున్నారు. ప్రత్యేక పూజల పేరిట వసూళ్లు చేసి.. స్వాహా చేసినట్లు తెలుస్తోంది. ఐదేళ్ల పాటు ఆలయంలో ఎలాంటి లెక్కలు లేకుండా.. ఇష్టారాజ్యంగా నిధులు ఖర్చు చేయడం వంటి ఆరోపణలపై ఇటీవల భక్తులు దేవదాయశాఖ ఉన్నతాధికారులకు నేరుగా ఫిర్యాదులు చేశారు.

వంద కిలోల ఇత్తడి మాయం..!

శ్రీ వీరాంజనేయస్వామి ఆలయలో.. దశావతారాల ఉప ఆలయం ఉంది. ఈ ఆలయానికి భక్తులు సమకూర్చిన వంద కిలోల ఇత్తడి రికార్డుల్లో లేకుండా మాయం అయింది. దశావతారాల ఆలయంలో శిథిలమైన ధ్వజ స్తంభాన్ని 2022 వ ఏలో పునఃప్రతిష్ఠించారు. ధ్వజ స్తంభానికి ఓ మహిళా భక్తురాలు ఇత్తడి మానిగలు తొడగడానికి రూ.1.50 లక్షలు విరాళమిచ్చారు. ఈ నగదు విరాళ వివరాలు, శిథిలమైన ధ్వజస్తంబానికి చెందిన వంద కిలోల ఇత్తడి తొడుగులు, బాలవెల్లి అలంకారాలు ఇతర వివరాలు ఏమీ ఆలయ రికార్డుల్లో నమోదు చేయలేదు. వంద కిలోల వరకు పాత ఇత్తడి ఓ వైసీపీ నాయకుడికి అనధికారికంగా అప్పగించినట్లు సమాచారం. మహిళా భక్తురాలు ఇచ్చిన విరాళం కూడా కొందరు ఉద్యోగులు సొంతానికే వినియోగించుకున్నట్లు తెలుస్తోంది. 2022 లో పునఃప్రతిష్ఠించిన ధ్వజనస్తంభం కూడా ఇత్తడి మానికల తొడుగులు లేకపోవడంతో.. కేవలం మూడేళ్లలోనే శిథిలమై.. పూజకు పనికి రాకుండా పోయింది. దీంతో అధికారులు బాల ధ్వజస్తంభాన్ని ఏర్పాటు చేసి పూజలు నిర్వహిస్తున్నారు.



శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలోని శిథిలమైన దశావతారాల ధ్వజస్తంభం

ఫిర్యాదులు బుట్టదాఖలు

విరాళాల సొమ్ము దుర్వినియోగంపై గతంలో భక్తులు అప్పటి వైసీపీ పాలకులకు ఫిర్యాదులు చేశారు. అధికారుల బాధ్యతారాహిత్యంతో.. అవి బుట్ట దాఖలు అయ్యాయి. ఇటీవల కొందరు భక్తులు స్థానిక ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్‌ను స్వయంగా కలసి.. ఆలయంలో జరిగిన అక్రమాల విషయం ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే దేవదాయశాఖ ఉన్నతాధికారులకు అక్రమాల గుట్టు విప్పాలని లేఖ రాశారు. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు దేవదాయశాఖ డెప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ ఆలయ రికార్డులను తనిఖీ చేశారు. విరాళాలు అందజేసిన భక్తులను రహస్యంగా విచారించి, వారి నుంచి లిఖిత పూర్వకంగా సమాధానాలు రాబట్టారు. భోక్తలపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు నివేదించినట్లు సమాచారం. ఇత్తడి మానికల కోసం విరాళమిచ్చిన మహిళా భక్తురాలు కూడా విచారణకు హాజరై లిఖిత పూర్వక సమాధానాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. మరో కొద్ది రోజులలో ఈ అక్రమాలపై సమగ్ర విచారణ, నివేదిక ఆధారంగా చర్యలు ఉంటాయని దేవదాయశాఖ వర్గాల్లో చర్చ నడుస్తోంది.

అమరావతి.. అష్టదిగ్బంధనం

(5వ పేజీ తరువాయి)

డీఎస్పీలు భద్రత ఏర్పాట్లలో క్షణం తీరికలేకుండా విధుల్లో నిమగ్నమయ్యారు. ప్రధాని రోడ్ షో, పాల్గొనే సభా వేదిక, శంకుస్థాపన చేసే పైలాన్ ప్రాంతాలను పోలీసు బలగాలు అదుపులోకి తీసుకుని పహారా కాయడమే కాకుండా అనుక్షణం తనిఖీలు నిర్వహిస్తున్నాయి. ప్రధాని పర్యటనకు సంబంధించిన పూర్తి భద్రతా ఏర్పాట్లను ఎస్పీజీ పర్యవేక్షణలోనే నిర్వహిస్తున్నారు. ప్రత్యేక విమానంలో ప్రధాని మోదీ అడుగుపెట్టే గన్నవరం విమానాశ్రయం నుంచి రాజధాని ప్రాంతంలో పర్యటించే ప్రాంతాలన్నింటిలో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. కాగా బుధవారం నిర్వహించిన అనధికార ట్రయల్ రన్ ఎటువంటి ఘటనలకు ఆస్కారం లేకుండా సజావుగా ముగియడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. కాగా గురువారం ట్రయల్‌రన్ నిర్వహించనున్నారు.

తనిఖీలు... సోదాలు

ప్రధాని పర్యటన దృష్టిలో ఉంచుకుని కేంద్ర, రాష్ట్ర హోం శాఖల పరిధిలో అన్ని పోలీసు విభాగాలు రంగం లోకి దిగాయి. ఎస్పీజీ నేతృత్వంలో రాజధాని ప్రాంతాన్ని ఆయా బలగాలు జల్లెడ పడుతున్నాయి. రాజధాని గ్రామా ల్లో అడుగుపెట్టే సాధారణ వ్యక్తులను కూడా వదలకుండా తనిఖీలు చేస్తున్నారు. ప్రధాని సభ జరిగే వెలగపూడి ప్రాంతానికి సుమారు 25 కిలో మీటర్ల పరిధి నుంచే చెక్‌పోస్టులు, పికెట్లు ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక బలగాలను రంగంలోకి దించారు. రాజధాని ప్రాంతానికి వచ్చే అన్ని రోడ్లలో పోలీసులు మోహరించాయి.

ఏర్పాట్లు పరిశీలించిన నారాయణ

వెలగపూడి సచివాయం సమీపంలో ఏర్పాటు చేసిన ప్రధాని బహిరంగ సభ, వేదిక వద్ద ఏర్పాట్లను పురపాలక పట్టణాభివృద్ది శాఖ మంత్రి నారాయణ, గుంటూరు కలెక్టర్ నాగలక్ష్మి బుధవారం వేర్వేరుగా పరిశీలించారు. భద్రతా ఏర్పాట్లపై పోలీసు ఉన్నతాధికారులతో వారు మాట్లాడారు. వేదిక వెనుక అమరావతి పనులకు శంకుస్థాపన స్థూపం(పైలాన్) పనులను మంత్రి పరిశీలించారు. ఐజీ సర్వశ్రేష్ఠత్రిపాఠి, ఎస్పీ సతీష్‌కుమార్, ప్రధాని సభ కార్యక్రమ నోడల్ అధికారి వీరపాండ్యన్ ఉన్నారు.

డ్రోన్‌లు, బెలూన్‌లు ఎగురవేయడం నిషేధం

ప్రధానమంత్రి మోదీ రాజధాని పర్యటన దృష్ట్యా వెలగపూడి సచివాలయంతో పాటు పరిసర ప్రాంతాల్లో అనధికార డ్రోన్లు, బెలూన్లు ఎగురవేయడం నిషేధమని గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ హెచ్చరించారు. మే 2న తుళ్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని వెలగపూడి సచివాలయం సమీపంలో నిర్వహించనున్న రాజధాని పునఃప్రారంభ కార్యక్రమానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రానున్న నేపథ్యంలో సచివాలయం, పరిసర ప్రాంతాల్లో అనధికారికంగా ఎటువంటి డ్రోన్లు, నలుపు రంగు బెలూన్స్, ఇతర రకాలైన బెలూన్స్ ఎగురవేయడం నిషిద్ధమన్నారు. ఈ పర్యటన నేపథ్యంలో హెలికాప్టర్ రాకపోకలు జరుగుతాయన్నారు. ఈ నేపథ్యంలో అనధికార డ్రోన్లు మరియు బెలూన్లు ఎగురవేయడం వలన ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగే అవకాశం ఉందన్నారు. వాటిని ఎగురవేయ రాదని ప్రజలకు సూచిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ఎవరైనా పోలీసుల హెచ్చరికలు అతిక్రమిస్తే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



తుళ్లూరులో ఆహ్వాన పత్రికలు అందజేస్తున్న రైతులు



సీడ్ రోడ్డు మీద వాహనాల డైవర్షన్ కోసం ఏర్పాటు చేసిన పోలీసు చెక్ పోస్టు



ప్రధాని వచ్చే మార్గంలో జాగిలాలతో బాంబ్ స్క్వాడ్ తనిఖీలు



ప్రధాని మంత్రి ఆవిష్కరించే పైలాన్‌ను పరిశీలిస్తున్న మంత్రి నారాయణ

పశ్చిమ డెల్టాకు 1316 క్యూసెక్కుల నీరు

దుగ్గిరాల, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): కృష్ణాపశ్చిమ డెలాక్టు ప్రకాశం బ్యారేజి నుంచి 1316 క్యూసెక్కుల నీటిని బుధవారం విడుదల చేసినట్లు నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. బ్యారేజి వద్ద 11.4 అడుగుల నీటిమట్టం ఉండగా రేపల్లెకాల్వకు 190, తూర్పుకాల్వకు 122, పశ్చిమకాల్వకు 66, నిజాంపట్నం కాల్వకు 225, కొమ్మమూరుకాల్వకు 514 క్యూసెక్కులనీరు విడుదల చేస్తున్నారు.

దుగ్గిరాల యార్డులో పసుపు ధరలు

దుగ్గిరాల, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): స్థానిక పసుపు మార్కెట్ యార్డులో బుధవారం జరిగిన వేలంలో 732 బస్తాల పసుపు విక్రయాలు జరిగాయి. కొమ్ములు క్వింటాల్‌కు కనిష్ఠధర రూ.10,100, గరిష్ఠధర రూ.11,300, మోడల్‌ధర రూ.10,700 పలికాయి. కాయ క్వింటాల్‌కు కనిష్ఠధర రూ.10,100, గరిష్ఠధర రూ.11,300, మోడల్‌ధర రూ.10,700 పలికాయి.

148వ రోజుకు చేరుకున్న దీక్షలు

తాడేపల్లి టౌన్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని, చట్టప్రకారం రావాల్సిన బకాయిలు కోరుతూ ఏసీసీ సిమెంటు కార్మికులు చేస్తున్న రిలే దీక్షలు బుధవారంతో 148వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో సీహెచ్ పిచ్చయ్య, ఎండీ ఇస్మాయిల్, ఎం గురవయ్య, వై సాంబ శివరావు, కె.ఆదినారాయణ కూర్చున్నారు. ఈ రిలే దీక్షలను యూనియన్ నేత కూరపాటి స్టీవెన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్యాక్టరీ కార్మికుల విషయం పట్ల ప్రభుత్వం అశ్రద్ధ వహించడం సరికాదన్నారు. నియోజకవర్గంలో ప్రధానమైన సమస్యగా ముందుకొచ్చిన సిమెంటు ఫ్యాక్టరీ కార్మికుల సమస్యలను పరిష్కరించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఆశీర్వాదం, బీ సూర్యప్రకాష్‌రావు, యెహోషువ, రమాదేవి, శారమ్మ, దుర్గాభవాని, ఇమాంబి, రమణ, సువర్ణకుమారి, విజయశ్రీ, లక్ష్మి, నాగేశ్వరరావు, చరణ్, సాయి చరితశ్రీ, ఆద్య తదితరులు పాల్గొన్నారు.

ఐటీఐలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

తెనాలి అర్బన్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐలలో ప్రవేశాలకు జిల్లా కన్వీనర్ రావి చిన్న వెంకటేశ్వర్లు బుధవారం తెలిపారు. మే 24లోగా తగిన సర్టిఫికెట్లతో వెబ్‌సైట్‌లో గాని, గుంటూరు నమోదు కేంద్రంలో గాని పేర్లు నమోదు చేసుకోవాలని చెప్పారు. నమోదు చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేస్తారని, జూన్ 2 నుంచి 10 వరకు కౌన్సెలింగ్ నిర్వహిస్తామన్నారు.


జగన్‌ది శవ రాజకీయమే.. సేవా రాజకీయం కాదు

● ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహన కృష్ణ

గుంటూరు, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): జగన్‌ది శవ రాజకీయమే తప్ప సేవా రాజకీయం కాదని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ అన్నారు. సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం పరిసరాల్లో గోడ కూలిన ఘటనపై బుధవారం ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దుర్ఘటనలో ఎనిమిది మంది భక్తులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని, బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం అర్ధరాత్రి సింహాచలంలో వర్షం బీభత్సం సృష్టించిందని, ఏడాదికోసారి చందనోత్సవం రోజు లభించే నిజరూప దర్శనం కోసం వేచి వున్న భక్తుల ఆనందాన్ని ఆవిరి చేస్తూ, గోడ కూలి ప్రాణాలను బలిగొనడం అత్యంత బాధాకరమన్నారు. భక్తుల ప్రాణాలు పోయినప్పుడు కూడా మౌనం పాటించలేని జగన్ వికృత రాజకీయం చూస్తుంటే భయం వేస్తోందన్నారు. ప్రకృతి విపత్తుల వంటి విషాద ఘటనలను కూడా రాజకీయం చేయడం వైసీపీకి అలవాటుగా మారిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

రాజధాని పునర్నిర్మాణంతో బంగారు భవిష్యత్

● ఏపీఐడీసీ డేగల ప్రభాకర్



గుంటూరు, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతి పునర్నిర్మాణంతో భావి తరాలకు బంగారు భవిష్యత్తు ఉంటుందని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డేగల ప్రభాకర్ అన్నారు. పార్టీ నగర కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో విధ్వంసానికి గురైన అమరావతి అభివృద్ధిని తిరిగి పట్టాలు ఎక్కించేందుకు కూటమి ప్రభుత్వం అమరావతికి శ్రీకారం చుట్టిందని ఆయన అన్నారు. మే 2న ప్రధాని నరేంద్ర మోదీ చేతులమీదుగా జరిగే అమరావతి నిర్మాణ పనుల పునః ప్రారంభోత్సవ కార్యక్రమంలో అన్ని ప్రాంతాల ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అందరి రాజధానిగా అమరావతి నిర్మాణం సాగుతుందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజధాని పనులు పరుగులు పెడుతున్నాయన్నారు. ప్రపంచ బ్యాంకు, ఏడీబీల నుంచి రుణం మంజూరైందన్నారు. జర్మనీకి చెందిన డెవలప్‌మెంట్ బ్యాంకు కేఎఫ్‌డబ్ల్యూ నుంచి రుణం పొందేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు. రాజధాని అమరావతి పూర్తయితే 175 నియోజకవర్గాల యువతకు ఉద్యోగాలు, ఉపాధి దొరుకుతుందన్నారు. పదేళ్ల తరవాత సైబరాబాద్ వద్ద పెరిగినట్లు ఇక్కడ భూములు విలువ పెరుగుతుందన్నారు. అమరావతి ప్రపంచంలోనే తొలి సోలార్ నగరంగా చరిత్ర సృష్టించనుందని, అమరావతి నగర విద్యుత్ అవసరాల నిమిత్తం 2,700 మెగావాట్ల గ్రీన్ ఎనర్జీని వినియోగించుకునేలా ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేసిందన్నారు.

అమరావతి పునర్నిర్మాణంలో భాగస్వాములు కండి

● ప్రత్తిపాడు, చంద్రగిరి ఎమ్మెల్యేలు రామాంజనేయులు, పులివర్తి నాని
● ప్రధాని మోదీ పర్యటన విజయవంతం చేయాలని విస్తృత ప్రచారం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామాంజనేయులు, పక్కన చంద్రగిరి ఎమ్మెల్యే నాని

ప్రత్తిపాడు, పెదనందిపాడు, కాకుమాను, వట్టిచెరుకూరు, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రుల కలల రాజధానికి స్వచ్ఛందంగా భూములు ఇచ్చిన రైతుల కలను సాకారం చేసేందుకు శుక్రవారం ప్రధాని నరేంద్రమోదీ రాష్ట్ర రాజధాని అమరావతి పునర్నిర్మాణ ప్రారంభోత్సవానికి వస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ప్రత్తిపాడు, చంద్రగిరి ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, పులివర్తి నాని పిలుపునిచ్చారు. నియోజకవర్గ పరిశీలకుడిగా పులివర్తి నాని, బూర్ల రామాంజనేయులతో కలిసి బుధవారం పలు మండలాల్లో పర్యటించారు. స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించారు. ప్రధాని సభకు విచ్చేసి, విజయవంతం చేయాలని వారికి దిశానిర్దేశం చేశారు. వట్టిచెరుకూరు మండలం కేంద్రంలో, ప్రత్తిపాడు మండల పరిధిలోని తిక్కిరెడ్డిపాలెం సీతారామస్వామి కల్యాణ మండపం, కాకుమానులోని టీడీపీ కార్యాలయం, పెదనందిపాడు సోమేశ్వరస్వామి కల్యాణ మండపంలో జరిగిన ప్రత్యేక సమావేశాల్లోని ప్రతి ఇంటి నుంచి పునర్నిర్మాణ కార్యక్రమానికి రావాలని ఆహ్వానం పలికారు. గ్రామాల వారీగా సమీక్ష నిర్వహించి.. ఆయా గ్రామాలకు కావాల్సిన బస్సులు సౌకర్యాలపై సమీక్ష నిర్వహించారు. రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపించ గల విజన్ ఉన్న నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని, నాలుగేళ్ల లో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా రాజధాని నిర్మాణం చేపట్టడం జరుగుతుందని వివరించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, ఆయా మండలాల కూటమి నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

ప్రధాని మోదీకి ఘన స్వాగతం పలుకుదాం

● ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ

మంగళగిరి సిటీ, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): అమమరావతి రాజధాని పనులను పునఃప్రారంభించేందుకు ఈ నెల రెండో తేదీన రాష్ట్రానికి విచ్చేస్తున్న ప్రధాని నరేంద్ర మోదీకి ఘనస్వాగతం పలికి, ఆ సభను విజయవంతం చేయాలని తణుకు ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ పిలుపునిచ్చారు. మంగళగిరి పట్టణ, మండలానికి చెందిన కూటమి నేతలతో బుధవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. నాంచారమ్మ చెరువు వద్ద గల శ్రీభద్రావతి సమేత భావనారుషి స్వామి వారి కల్యాణ మండపంలో ఈ సమావేశం జరిగింది. ఎమ్మెల్యే రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రధాని మోదీ పర్యటనను విజయవంతం చేసేందుకు మంగళగిరి నుంచి కూటమి శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. ప్రజలను చైతన్య పరిచి అన్ని గ్రామాలు, వార్డుల్లోని కూటమి నాయకులు వారిని వెంటబెట్టుకుని తీసుకువచ్చే ఏర్పాట్లను వ్యక్తిగతంగా తీసుకోవాలని సూచించారు. సీఎం చంద్రబాబు అమరావతి నిర్మాణం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని, అందుకు మనమందరం కూడా మన వంతు సహకారం అందించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏపీ పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, టీటీడీ ధర్మకర్త తమ్మిశెట్టి జానకీదేవి, టీడీపీ గుంటూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, నియోజకవర్గ పరిశీలకుడు ముమ్మిడి సత్యనారాయణ, మంగళగిరి మార్కెట్ యార్డు చైర్మన్ జవ్వాది కిరణ్‌చంద్, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారధి, కందుల నాగార్జున, మున్నంగి శివశేష గిరిరావు, బోగి కోటేశ్వరరావు, వెంకట మారుతీరావు తదితరులు పాల్గొన్నారు

కొనసాగుతున్న ఆహ్వాన పత్రాల అందజేత

తుళ్లూరు, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ప్రధాని నరేంద్ర మోదీ మే2న రాజధాని అమరావతి నిర్మాణ పునఃప్రారంభ పనులకు శంకుస్థాపన చేయటానికి వస్తున్నారు. ఈ సందర్భంగా వెలగపూడి సచివాలయం దగ్గర్లో వేదిక ఏర్పాటు పనులు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో ప్రధాని సభకు ప్రతి ఒక్కరు రావాలని కోరుతూ రాజధాని గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ఆహ్వాన పత్రాలను రెండు రోజుల నుంచి రైతులు అందజేస్తున్నారు. ప్రధాని ఆ రోజు మధ్యాహ్నం 3 గంటలకు అమరావతిలో అడుగు పెడతారని అంతకంటే ముందే సభా వేదిక వద్దకు చేరుకోవాలని ఆహ్వాన పత్రికలు అందజేసేటప్పుడు వివరిస్తున్నారు. మైక్‌లో ప్రధాని సభకు రావాలని గ్రామాల్లో ప్రచారం కూడా నిర్వహిస్తున్నారు.

ఏషియన్ చాంపియన్‌షిప్‌కు జెస్సీరాజ్ ఎంపిక



జెస్సీ రాజ్

మంగళగిరి సిటీ, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డు గ్రహీత, మంగళగిరికి చెందిన స్కేటర్ మాత్రపు జెస్సీరాజ్ ఆర్టిస్టిక్ స్కేటింగ్ అండర్-14 ఏషియన్ చాంపియన్‌షిప్‌కు ఎంపికైంది. జూలై 20 నుంచి 30వ తేదీ వరకు దక్షిణ కొరియాలో జరిగే ఈ చాంపియన్‌షిప్‌కు జెస్సీరాజ్ భారత జట్టు తరపున ప్రాతినిధ్యం వహిస్తుంది. ఇటీవల జరిగిన జాతీయ జట్టు ఎంపిక పోటీల్లో అత్యుత్తమ క్రీడా నైపుణ్యం ప్రదర్శించి భారత జట్టులో చోటు దక్కించుకుంది. ఈ నెల 15 నుంచి 30వ తేదీ వరకు, జూన్ 15 నుంచి 30వ తేదీ వరకు మొహాలీలో రెండు విడతలుగా జరిగే భారత్ క్యాంపులో జెస్సీకి కోచ్‌లు శిక్షణ ఇవ్వనున్నారు. ఏపీ నుంచి సోలో డాన్స్ అండర్-14 కేటగిరీలో జెస్సీరాజ్ మాత్రమే ఎంపికైంది. ఆమె అంతర్జాతీయ వేదికలపై రాణించి 14 ఏళ్ల వయస్సులోనే 50 పైగా రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలను సాధించింది. ఏషియన్ పోటీలకు ఎంపికైన జెస్సీరాజ్‌ను పలువురు ప్రముఖులు అభినందించారు.

అమరావతి పండుగను జయప్రదం చేయాలి

● టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దానబోయిన

మంగళగిరి, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా మే రెండో తేదీన జరుగనున్న అమరావతి పనుల పునఃప్రారంభ వేడుకలను జయప్రదం చేయాలని టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దానబోయిన సుందరరావు యాదవ్ పిలుపునిచ్చారు. మంగళగిరి పట్టణంలో బుధవారం ఆయన స్థానిక నేతలతో సమావేశమయ్యారు. దానబోయిన మాట్లాడుతూ ఆంధ్ర ప్రజల కలల రాజధాని అమరావతిని అభివృద్ధి చేసేందుకు సీఎం చంద్రబాబు ఎంతగానో శ్రమిస్తే వైసీపీ ప్రభుత్వం అమరావతి విధ్వంసానికి పాల్పడిందని ధ్వజమెత్తారు. ఈ నేపథ్యంలో తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అయిన అమరావతిని పునర్నిర్మించేందుకు జరుగుతున్న మహత్కార్యంలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారధి, టీడీపీ నేతలు బత్తుల నాగరాజు, కొల్లి వెంకట రామయ్య చౌదరి, రుద్రు శ్రీనివాస్, మర్రి ఏసుబాబు, తోట శ్రీను బాబు పాల్గొన్నారు.

కమ్మ సేవా సమాఖ్య ట్రస్టు ఆవిర్భావం



సమావేశంలో పాల్గొన్న కమ్మ వారి సేవా సమాఖ్య ట్రస్టు ప్రతినిధులు

మంగళగిరి, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): మంగళగిరి రాయల్ బాంకెట్స్ హాల్లో బుధవారం కమ్మ ప్రముఖుల సమావేశం గూడూరు సత్యనారాయణ అధ్యక్షతన జరిగగింది. సమా వేశంలో ఏపీ కమ్మ వారి సేవా సమాఖ్య పేరు మీద ట్రస్టు ఏర్పాటు చేసినట్టు ప్రకటించారు. ట్రస్టుకు గౌరవాధ్యక్షుడిగా డాక్టర్ గని భాస్కరరావు, అధ్యక్షుడిగా మండవ మురళీ కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా కొత్తపల్లి రమేష్ చంద్ర, కోశాధికారిగా గూడూరు నాగకోటేశ్వరరావు, కార్యదర్శిగా సూరపనేని స్వరూపరాణి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గూడూరు సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో కమ్మ సామాజిక వర్గంలో సేవాభావంతో పనిచేస్తున్న ప్రముఖులందరూ సమావేశమై లేని వాళ్లకు ఉన్న వాళ్లం సాయం చేస్తే అట్టడు గున వున్న వారు ఎలా పైకి వస్తారనే విషయాలపై చర్చించామన్నారు. విజయవాడ గ్రేటర్ కమ్మ వారి సేవా సమితి అధ్యక్షుడు నన్నప నేని నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఏటా 150 మంది విద్యార్థులను చదివిస్తున్నామని చెప్పారు. గూడూరు సత్యనారాయణ హైదరాబాద్‌లో కాకతీయ విద్యా ట్రస్టును ఏర్పాటు చేసి 12 హాస్టల్స్ నడుపుతున్నారని, పిల్లలకు ఖర్చు లేకుండా చదివించాలని ఏపీ, తెలంగాణలో వంద హాస్టల్స్‌కు పెంచాలనే ఆయన నిర్ణయం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో టీటీడీ ట్రస్టు బోర్డు సభ్యుడు అక్కినేని ముని కోటేశ్వరరావు, ప్రకాశం జిల్లా కమ్మ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి ఆలా హనుమంత రావు, కన్వీనర్ కాట్రగడ్డ రఘుపతిరావు, వందలపు జగదీశ్, గుమ్మడి రామకృష్ణ, గద్దె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలి

● సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పాశం రామారావు



నల్లమడ వాగును పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

పెదనందిపాడు, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): నల్లమడ వాగు ఆధునికీకరణకు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పాశం రామారావు అన్నారు. స్థానిక నల్లమడ వాగును బుధవారం సీపీఎం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లమడ వాగులో పిచ్చిచెట్లు దట్టంగా పెరిగి నీటి ప్రవాహానికి తీవ్ర ఆటంకం కలుగుతుందని, కరకట్టలకు గండ్లు పడి ఇన్‌లెట్‌లు పూర్తిగా శిథిలావస్థకు చేరాయని దీని వల్ల కొద్దిపాటి వర్షాలకే నీరు పొలాల్లోకి చేరుతుందని, దీంతో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. ఎన్నికల్లో నల్లమడ ఆధునికీకరణకు నిధులు కేటాయించి, వరద ముంపు సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని ఈ మేరకు తక్షణమే నిధులు కేటాయించి వేసవిలోనే పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం గుంటూరు ఛానెల్‌కు నిధులు కేటాయించి, భూసేకరణ చేపట్టినట్లు పత్రికా ప్రకటనలు ఇచ్చారని వెంటనే పనులు ప్రారంభించి ఈ ప్రాంత తాగు, సాగునీటి సమస్య పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు దొప్పలపూడి రమేష్‌బాబు, జంపని రామారావు, ముద్దన వెంకటేశ్వర్లు, పఠాన్ సలీం, నల్లమోతు రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మె నోటీసు అందజేత



అడిషనల్ కమిషనర్ శకుంతలకు సమ్మె నోటీసు అందజేస్తున్న నేతలు

మంగళగిరి సిటీ, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశ వ్యాపితంగా కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా ఈ నెల 20వ తేదీన జరుగనున్న సార్వత్రిక సమ్మెకు సంబంధించి బుధవారం సీఐటీయూ, ఏఐటీయూసీ నేతలు ఎంటీఎంసీ అడిషనల్ కమిషనర్‌కు సమ్మె నోటీసును అందజేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ, సీఐటీయూ నేతలు అన్నవరపు ప్రభాకర్‌రావు, జీ దుర్గారావు, వెంకటేశ్వరరావు, చెంగయ్య, జవహర్‌లాల్, వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

జడ్పీహెచ్‌లో భోజనశాల నిర్మాణానికి శంకుస్థాపన



పాఠశాలలో భోజనశాల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న పూర్వపు విద్యార్థి సంఘ నాయకులు

పెదనందిపాడు, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): స్థానిక జిల్లాపరిషత్ పాఠశాలలో పూర్వపు విద్యార్థులు, నాట్స్ మాజీ అధ్యక్షుడు నూతి బాపయ్యచౌదరి సహకారంతో రూ.12లక్షలతో నిర్మించనున్న భోజనశాల భవనానికి బుధవారం శంకుస్థాపన చేశారు. గతంలో ఈ పాఠశాలలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న నూతి బాపయ్యచౌదరి పాఠశాల అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. దీనిలో భాగంగా బాపయ్యచౌదరి రూ.9లక్షలు, పూర్వపు విద్యార్థులు దాసరి శేషగిరిరావు రూ.లక్ష, పొత్తూరి రజినీకాంత్ రూ.లక్ష, దాసరి రమేష్ రూ.లక్ష, కాపు వెంకటసుబ్బారావు రూ.10వేలు విరాళాలు అందించారు. భోజనశాల నిర్మాణానికి బాపయ్యచౌదరి తల్లిదండ్రులు సుబ్బారావు, సీతాదేవిలు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ షేక్ కరీముల్లా, ప్రిన్సిపాల్ జీ వీరరాఘవయ్య, హెచ్‌ఎం లక్ష్మీదుర్గా, పూర్వపు విద్యార్థి సంఘ నాయకులు గుంటుపల్లి అప్పారావు, కాకుమాను నాగేశ్వరరావు, రావి శివరామకృష్ణయ్య, మక్కెన జవహర్‌రాణి, దాసరి సుబ్బారావు, ఆళ్ల భాస్కరరావు, గేరా మోహనరావు, శీలం అంకారావు, షేక్ శివ తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

● పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ శివాని

వట్టిచెరుకూరు, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి) : పెరుగుతున్న వేసవి ఉష్ణోగ్రత వల్ల వడ దెబ్బకు గురయ్యే ప్రమాదాలు ఎక్కువగా ఉన్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వట్టిచెరుకూరు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ శివాని ప్రజలకు సూచించారు. వేసవి ఎండల తీవ్రత పెరిగిన నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆమె సూచించారు. వడ దెబ్బకు గురైన వారిని చల్లని ప్రదేశానికి చేర్చటం, శరీరంలో ఉష్ణోగ్రతలు తగ్గటానికి చల్లటి నీటితో శరీరాన్ని తుడవాలని కొబ్బరి బోండాల నీరు, ఉప్పు కలిపిన మజ్జిగ, ఓఆర్ఎస్ ఎలక్ట్రోలైట్ వంటి లవణాలతో కూడిన ద్రవ పదార్థాలు ఇవ్వాలన్నారు. వట్టిచెరుకూరు ప్రభుత్వాస్పత్రిలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందిస్తామని ఆమె వివరించారు.

5 నుంచి కూచిపూడి నృత్య శిక్షణ తరగతులు

పొన్నూరు టౌన్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని వాసవి కన్యకపరమేశ్వరి కల్యాణ మండపంలో మే 5నుంచి కూచిపూడి నృత్యం వేసవి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు నటరాజ కూచిపూడి నాట్య నిలయం నిర్వాహకురాలు ఓంకారేశ్వరి బుధవారం తెలిపారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి 11వరకు ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కూచిపూడి నృత్యం అభ్యసించడం కూడా దేహదారుఢ్యం, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, క్రమశిక్షణ, అలవడతాయన్నారు. ఈ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఓంకారేశ్వరి కోరారు. ఇతర వివరాల కోసం 7013463637, 9490792868 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

చైతన్య తపోవన్‌లో రేపు ఆదిశంకరాచార్యుల జయంతి



మాట్లాడుతున్న మాతా శివచైతన్యానంద

తాడేపల్లి టౌన్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): తాడేపల్లి పట్టణంలోని నులకపేట శ్రీచైతన్య తపోవన్‌లో మే 2వ తేదీన ఆదిశంకరాచార్యుల జయంతిని ఘనంగా నిర్వహిస్తున్నామని చైతన్య తపోవన్ వ్యవస్థాపకులు శ్రీమాతా శివానంద సరస్వతి తెలిపారు. బుధవారం చైతన్య తపోవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మే 2న ఆదిశంకరాచార్యుల జయంతి సందర్భంగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అన్ని పీఠాధిపతులకు ఆదిశంకరాచార్యులు మూలమని తెలిపారు. అలాగే చైతన్య తపోవన్ స్థాపించి ఆరోజుతో 28 సంవత్సరాలు పూర్తవుతుందని చెప్పారు. ఉదయం 8 గంట లకు శ్రీశంకర పాదుకార్చన, 9 గంటలకు శ్రీశంకర శరణాగతి, సాయంత్రం 4 గంటలకు నృత్యార్చన, 6 గంటలకు శ్రీశంకర కృప అమ్మ సందేశం, 7 గంటలకు నృత్యనీరాజనం, 8 గంటలకు ప్రసాద వినియోగం జరుగుతుందని మాతాజీ తెలిపారు. భక్తులు విరివిగా పాల్గొనాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

హజ్ కమిటీ సభ్యురాలిగా జబీన్ బాధ్యతల స్వీకరణ



ఆంధ్రప్రదేశ్ హజ్‌కమిటీ సభ్యురాలిగా బాధ్యతలు స్వీకరించిన ఎంపీపీ జబీన్

దుగ్గిరాల, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ హజ్‌కమిటీ సభ్యురాలిగా దుగ్గిరాల ఎంపీపీ షేక్ జబీన్ బుధవారం బాధ్యతలు స్వీకరించింది. విజయవాడ లబ్బీపేటలోని హజ్‌కమిటీ కార్యాలయంలో బుధవారం సాయంత్రం జరిగిన చైర్మన్ ఎన్నిక సందర్భంగా సభ్యురాలిగా బాధ్యతలు స్వీకరించింది. ఎంపీపీగా బాధ్యతలు నిర్వహిస్తున్న తనకు హజ్‌కమిటీ సభ్యురాలిగాను హజ్ యాత్రికులకు సేవలందించే అవకాశం కల్పించిన మంత్రి నారా లోకేశ్‌కు జబీన్ కృతజ్ఞతలు తెలిపారు. జబీన్‌కు టీడీపీ మైనార్టీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండీ నిజాముద్దీన్, మంగళగిరి నియోజకవర్గ మైనార్టీసెల్ కార్యదర్శులు షేక్ నూరుద్దీన్, షేక్ మస్తాన్‌వలి, జిల్లా కార్యదర్శి లియాఖత్ ఆలీ, మండల అధ్యక్షుడు జలాలుద్దీన్, పలువురు మైనార్టీసెల్ నాయకులు అభినందనలు తెలిపారు.

విశ్రాంత ఏఎస్పీ కాళహస్తికి అభినందనలు



కాళహస్తి సత్యనారాయణను అభినందిస్తున్న వెంకయ్యనాయుడు

పెదనందిపాడు, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): పెదనందిపాడు ఎడ్యుకేషనల్ సొసైటీ ద్వారా గ్రామీణ ప్రాంతంలో పేద విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడుతున్న విశ్రాంత ఏఎస్పీ కాళహస్తి సత్యనారాయణను భారత మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు బుధవారం విజయవాడలో అభినందించారు. నంది పాఠశాలలో 10వ తరగతి ఫలితాల్లో ప్రతి ఏడాది విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధిస్తూ ఈ ఏడాది ఎన్ స్నేహిత 588 మార్కులు సాధించడంపై సంతోషం వ్యక్తం చేశారు. పాఠశాల 2025 బ్రోచర్‌ను ఆయన ఆవిష్కరించారు. పాఠశాల యాజమాన్యానికి, ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

నిర్మల ఫార్మసీ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు



ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

మంగళగిరి సిటీ, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ఆత్మకూరు గ్రామ పరిధిలోని నిర్మల ఫార్మసీ కళాశాలలో బుధవారం ప్రాంగణ ఎంపికలు నిర్వహించినట్టు ప్రిన్సిపాల్ డాక్టర్ బి.పాములరెడ్డి తెలిపారు. దేశీయ ఫార్మా సంస్థ హెటిరో కంపెనీ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించగా, వివిధ ఫార్మసీ కళాశాలల నుంచి మొత్తం 150 మంది విద్యార్థులు హాజరయ్యారని చెప్పారు. రాత పరీక్ష, వివిధ వడపోతల అనంతరం ఇంటర్వ్యూలు నిర్వహించి 128 మంది విద్యార్థులను వివిధ ఉద్యోగాలకు ఎంపిక చేశామని వెల్లడించారు. ఎంపికైన వారికి వారం రోజుల్లో నియామక పత్రాలు అందజేస్తామని హెటిరో సంస్థ ప్రతినిధి కే.సమీర్ తెలిపారు. విద్యార్థులను కళాశాల సెక్రెటరీ జీ నిర్మలజ్యోతి, ఉపాధి కల్పనాధికారి ఎం ప్రశాంతి, సమన్వయకర్తలు జోజిబాబు, భార్గవ్ గోపి తదితరులు అభినందించారు.

బీజేపీలో చేరిన మాజీ కౌన్సిలర్ మునగపాటి



తన అనుచరులతో కలిసి బీజేపీలో చేరిన మునగపాటి వెంకటేశ్వరరావు

మంగళగిరి, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): మంగళగిరి పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్, వైసీపీ నేత మునగపాటి వెంకటేశ్వరరావు సొంత గూటికి చేరారు. తన అనుచరులతో కలిసి బుధవారం ఆయన బీజేపీ జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు సమక్షంలో బీజేపీ కండువా కప్పుకున్నారు. బీజేపీలో సుదీర్ఘకాలం కొనసాగిన మునగపాటి రెండు మార్లు కౌన్సిలర్‌గా గెలిచారు. ఆ తర్వాత టీడీపీలో చేరి, 2024 ఎన్నికల సమయంలో వైసీపీలోకి వెళ్లారు. మళ్లీ ఇప్పుడు బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ చేనేత విభాగం రాష్ట్ర కన్వీనర్ జగ్గారపు శ్రీనివాసరావు, నేతలు యడ్లపాటి స్వరూపరాణి, కాంద్రు భానుకిషోర్, రవికిరణ్, భీమినేని చంద్రశేఖర్, కొక్కెర శ్రీనివాస్, నేరెళ్ల మాధవరావు, వైవీ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

● ఐసీసీఆర్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ అంజురంజన్

పెదకాకాని, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు ఉన్నత విద్య, సమున్నత వ్యక్తిత్వంతోనే ఉజ్వల భవిష్యత్తు సాకారమవుతుందని కేంద్ర ప్రభుత్వ ఎక్స్‌టర్నల్ అఫైర్స్ మంత్రిత్వ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ అంజు రంజన్ విద్యార్థులకు తెలియజేశారు. బుధవారం వర్సిటీలో నిర్వహించిన కెరీర్ డెవలప్మెంట్ స్ట్రాటజీస్ ఫర్ సక్సెస్ అనే అవగాహన సదస్సులో ఆమె కీలకోపన్యాసకురాలిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత విద్య తర్వాత అయోమయ స్థితిలో పడవద్దన్నారు. విద్యార్థులకు ఏ అంశంలోనైతే ఎక్కువ మక్కువ ఉంటుందో ఆ సబ్జెక్టులోనే ఉన్నత విద్యను అభ్యసించాలని ఆమె విద్యార్థులకు తన జీవితాన్ని ఉదాహరణగా చెప్పారు. సదస్సులో వర్సిటీ రెక్టార్ కె రత్న షీలామణి మాట్లాడుతూ విద్యార్థులు సరియైన విధంగా స్ఫూర్తి పొందాలన్నారు. వర్సిటీ రిజిస్ట్రార్ జి సింహాచలం, వర్సిటీ ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ సెల్ డైరెక్టర్ ఆచార్య పి.పద్మావతి, ఆర్ట్స్ కామర్స్ లా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎమ్ సురేష్ కుమార్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ప్రమీలరాణి, ఇంజినీరింగ్ కళాశాల సహాయ ప్రిన్సిపాల్స్ డాక్టర్ గోపీకృష్ణ, డాక్టర్ చంద్రమౌళి సిబ్బంది విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తెనాలి వార్తలు

◆ తెనాలి ◆ పొన్నూరు

5 నుంచి కూచిపూడి నృత్య శిక్షణ తరగతులు

పొన్నూరు టౌన్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని వాసవి కన్యకపరమేశ్వరి కల్యాణ మండపంలో మే 5నుంచి కూచిపూడి నృత్యం వేసవి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు నటరాజ కూచిపూడి నాట్య నిలయం నిర్వాహకురాలు ఓంకారేశ్వరి బుధవారం తెలిపారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి 11వరకు ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కూచిపూడి నృత్యం అభ్యసించడం కూడా దేహదారుఢ్యం, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, క్రమశిక్షణ, అలవడతాయన్నారు. ఈ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఓంకారేశ్వరి కోరారు. ఇతర వివరాల కోసం 7013463637, 9490792868 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

ఘనంగా అక్షయ తృతీయ పూజలు

తెనాలి అర్బన్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో బుధవారం అక్షయ తృతీయ పురస్కరించుకుని ఆలయాలలో ప్రత్యేక పూజలు చేశారు. నాజరుపేటలోని శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో అభిషేకాలు, చందన అలంకరణ నిర్వహించారు. స్వామి వారిని దర్శించి భక్తులు ప్రసాదాలు అందుకున్నారు. ఆలయంలో మే 10న స్వామివారి జయంతి, 22న హనుమజ్జయంతి, 25న స్వామివారి కల్యాణం జరుగుతాయని కమిటీ చైర్మన్ చంద్రశేఖరరెడ్డి తెలిపారు.

పేదలకు అన్నదానం

తెనాలి, మారీసుపేట, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): స్థానిక మారీసుపేట రైల్వేస్టేషన్ రోడ్డులోని శ్రీ శివలింగేశ్వర స్వామి భక్త బృందం సేవా సమితి కార్యాలయం వద్ద పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం ఎస్‌వీ యోగా సేవా సభ్యులు చిటుమడుగుల సురేష్‌బాబు వర్ధంతి సందర్భంగా భార్య శివలక్ష్మి కుమారులు మోహన్, చైతన్య, కుటుంబ సభ్యుల సహకారంతో పేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఎస్‌ఎస్‌ఎస్ భక్త బృందం అధ్యక్షుడు కుర్రా శ్రీను, ఎస్‌వీ యోగా కన్వీనర్ ముద్దాభక్తుని రమణయ్య, ఏసుబాబు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఐటీఐలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

తెనాలి అర్బన్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐలలో ప్రవేశాలకు జిల్లా కన్వీనర్ రావి చిన్న వెంకటేశ్వర్లు బుధవారం తెలిపారు. మే 24లోగా తగిన సర్టిఫికెట్లతో వెబ్‌సైట్‌లో గాని, గుంటూరు నమోదు కేంద్రంలో గాని పేర్లు నమోదు చేసుకోవాలని చెప్పారు. నమోదు చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేస్తారని, జూన్ 2 నుంచి 10 వరకు కౌన్సెలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

అధికారుల నిర్లక్ష్యంపై కౌన్సిలర్ల ధ్వజం



కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహిస్తున్న చైర్‌పర్సన్ రాధిక, అధికారులను నిలదీస్తున్న టీడీపీ కౌన్సిలర్లు త్రిమూర్తి, వెంకటేశ్వరావు, యుగంధర్ తదితరులు

- అభివృద్ధి పనుల అంచనా వేయకపోవటంపై ఆగ్రహం
- అధికారుల తీరుపై నిలదీసిన స్వపక్ష, విపక్ష సభ్యులు
- మునిసిపల్ స్టాండింగ్ కౌన్సిల్ నియామకంపై వివాదం
- ఐదు అంశాలు చర్చించకుండానే ఆమోదం
- సమావేశం తీరుపై టీడీపీ నాయకుల అసంతృప్తి

తెనాలి, మారీసుపేట, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): తెనాలి పట్టణంలోని 40 వార్డుల్లో చేపట్టవలసిన అభివృద్ధి పనులకు అంచనాలు వేయకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని దీనితో రోజులు గడుస్తున్నాయే తప్పపనులు ప్రారంభం కావడంలేదంటూ అధికార, విపక్ష సభ్యులు ధ్వజమెత్తారు. తెనాలి కౌన్సిల్ సాధారణ సమావేశం బుధవారం చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక అధ్యక్షతన జరిగాయి. ఉదయం 11.30 గంటలకు సాధారణ సమావేశం మొదలయితే, అజెండాలోని రెండు అంశాలు చర్చించిన తరువాత మూడో అంశం చదువుతుండగా 19వ వార్డు టీడీపీ కౌన్సిలర్ పసుపులేటి త్రిమూర్తి మాట్లాడుతూ సింగల్ టెండర్‌ను ఎలా ఆమోదిస్తారని దాని రూల్స్ చెప్పాలని మున్సిపల్ చైర్‌పర్సన్ రాధికను వివరణ కోరగా కమిషనర్ శేషన్నను సమాధానం చెప్పమని కమిషనర్ కోరారు. కమిషనర్ వివరణ ఇస్తూ ఆన్‌లైన్ ద్వారా పిలిచిన టెండర్లలో తక్కువ ధరకు కోట్‌చేసిన వారికి ఇవ్వవచ్చని తెలిపారు. దానిని తిరిగి పిలవచ్చాలేదా అనే విషయం చెప్పాలని, అ అంశాన్ని రద్దు చేయాలని త్రిమూర్తి పట్టుపట్టారు. ఇదే సందర్భంలో 34వ వార్డు కౌన్సిలర్ పేరం సంజీవరెడ్డి సింగిల్ టెండర్‌ను రద్దు చేయాలని చైర్‌పర్సన్‌ను కోరారు. 3వ అంశాన్ని రద్దు చేస్తున్నట్లు చైర్‌పర్సన్ తెలిపారు. అనంతరం 32అంశాలను అమోదించి 33వ అంశాన్ని సభ ముందుంచారు. 33వ అంశమైన మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ నియామకంపై చర్చించే క్రమంలో టీడీపీ కౌన్సిల్ సభ్యులు ఈ అంశాన్ని వాయిదావేయాలని కోరగా వైసీపీ కౌన్సిల్ సభ్యులు తీర్మానానికి మద్దతు తెలిపారు. తాత్కాలికంగా వాయిదా కోరామే తప్ప ఎవరిమీద వ్యతిరేకత కాదని టీడీపీ కౌన్సిలర్లు అనగా, చైర్‌పర్సన్ కుదరదని బదులిచ్చారు. దీంతో టీడీపీ సభ్యులు ఆమోదం తెలపకుండా ఏకపక్షంగా ఎలా చేస్తారంటూ నిలదీశారు. వారి మధ్య వాదోపవాదాలు ప్రారంభం కాగానే వైసీపీ కౌన్సిలర్లు లేచి మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించడంతో మిగిలిన ఐదు అంశాలు చర్చించకుండానే చైర్‌పర్సన్ ఆమోదించినట్లు తెలిపి రాధిక బెల్ మోగించి పోడియం నుంచి దిగివెళ్లారు. వైసీపీ నాయకులు సభా సంప్రదాలయను ఉల్లంఘిస్తున్నారంటూ టీడీపీ కౌన్సిలర్లు మండిపడ్డారు. వాయిదా కోరడం సభ్యుల హక్కుఅని దానికి సమాధానం చెప్పవలసిన బాధ్యత చైర్‌పర్సన్‌పై ఉందని ఏకపక్షంగా తీర్మానాలు చేసుకొని వెళ్లిపోయే దానికి కౌన్సిల్ సమావేశాలు నిర్వహించడం ఎందుకంటూ టీడీపీ కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తూ కౌన్సిల్ హాల్ నుంచి బయటకు వెళ్లిపోయారు. దీనికి ముందు పలువురు స్వపక్ష విపక్ష కౌన్సిల్ సభ్యులు తమ వార్డు సమస్యలను చైర్‌పర్సన్ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా 14వ వార్డులో వీధి కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని వార్డు ప్రజలు ఇచ్చిన వినతిపత్రాన్ని కౌన్సిలర్ దాసరి వీరవసంతరావు చైర్‌పర్సన్‌కు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, డీఈ శ్రీనివాసులు, ఎంహెచ్‌వో డాక్టర్ హెలెన్ నిర్మల, పలు శాఖల అధికారులు, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

చైర్‌పర్సన్ చాంబర్‌లో మంతనాలు...

కౌన్సిల్ సమావేశంలో 33వ అంశమైన మునిసిపల్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడి నియామకాన్ని ఆమోదం తెలపడంతో చైర్‌పర్సన్ చాంబర్‌లో వైసీపీ కౌన్సిలర్లు సమావేశమయ్యారు. లోపల తలుపునకు గడియ పెట్టుకొని మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడిని ఏకపక్షంగా ఆమోదించడంపై వైసీపీ కొందరు సభ్యులు అసంతృప్తి, ఆవేదన వ్యక్తం చేశారు. అయితే మంత్రి నాదెండ్ల మనోహర్ సూచనలు ఆమోదించక తప్పలేదంటూ చైర్‌పర్సన్ రాధిక బదులివ్వడంతో వైసీపీ కౌన్సిలర్లు మిన్నకున్నారు. స్టాండింగ్ కౌన్సిల్‌గా ఆమోదించిన హరిదాసు నళిని చైర్‌పర్సన్ రాధికను కలిశారు.

33వ అంశంపై టీడీపీ కౌన్సిలర్ల డిసెంట్ నోట్

33వ అంశమైన మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుని నియమించే అంశంపై వాయిదా కోరిన టీడీపీ కౌన్సిలర్లు డిసెంట్ నోట్‌ను చైర్‌పర్సన్ చాంబరులో మున్సిపల్ చైర్‌పర్సన్ రాధికకు అందజేశారు. అనంతరం టీడీపీ కౌన్సిలర్లు విలేకరులతో మాట్లాడుతూ కూటమి నేతల మధ్య వైసీపీ నాయకులు చిచ్చుపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. తాము కూటమి సభ్యుని నియమాకానికి అడ్డుకాదని తమ నాయకులు మంత్రి మనోహర్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్‌లతో చర్చించి ఆమోదం తెలుపుదామనుకున్నామన్నారు. ఇంతలోనే వైసీపీ కౌన్సిలర్లు తమ మధ్య చిచ్చుపెట్టేలా వ్యవహరించారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీడీపీ కౌన్సిలర్లు పసుపులేటి త్రిమూర్తి, ఎ.వెంకటేశ్వరావు, దేసు యుగంధర్, అన్నం పిన్నారావు, బోయపాటి అరుణ, లక్ష్మి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



గోదాము షట్టర్‌కు అల్లుకున్న గడ్డితీగలు, షట్టర్ ఎదుట పెరుగుతున్న రావిచెట్టు

గోదాముకు అల్లుకున్న నిర్లక్ష్యం

తెనాలి, మారీసుపేట, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): తెనాలి వ్యవసాయ మార్కెట్‌లో గోదాముల షట్టర్లకు రావి చెట్లు, గడ్డిజాతి చెట్లు అల్లుకున్నాయి. ఈ వ్యవసాయ మార్కెట్ గోదాములలో రైతులు పంట ఉత్పత్తులు భద్రపరిచేందుకు ప్రభుత్వం రూ.కోట్లు ఖర్చుపెట్టి గోదాములను ఏర్పాటుచేసింది. అయితే అధికారుల నిర్లక్ష్యంతో గోదాముల షట్టర్ల ముందు రావిచెట్టు పెరుగుతోంది. షట్టర్లకు పలు రకాల గడ్డి మొక్కలు అల్లుకొని గోదాముల పటిష్టత దెబ్బతినే పరిస్థితిలో ఉన్నాయి. అధికారులు తక్షణమే స్పందించి గోదాముల పటిష్టతకు చర్యలు చేపట్టాలని పలువురు రైతులు కోరుతున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్

అమరావతి సభను విజయవంతం చేయాలి

● ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్

పొన్నూరు టౌన్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): అమరావతి పునః ప్రారంభ సభకు గ్రామ గ్రామాల నుంచి ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ కోరారు. పొన్నూరు, చేబ్రోలు మండలాల్లో బుధవారం తెలుగుదేశంపార్టీ విస్తృత స్థాయి సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధానిమంత్రి నరేంద్రమోదీ అమరావతి ప్రజా రాజధాని పునః ప్రారంభ సభకు రానున్నట్లు చెప్పారు. అమరావతి అభివృద్ధిపై పొన్నూరు అభివృద్ధి ముడిపడి ఉందన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో అమరావతిని అణగదొక్కారని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌ల ఆధ్వర్యంలో అమరావతి నిర్మాణం తిరిగి పురుడుపోసుకుంటుందన్నారు. కార్యక్రమాలకు గ్రామాల నుంచి ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి ప్రజా మద్దతు తెలియజేయాలని ఎమ్మెల్యే నరేంద్రకుమార్ పిలుపునిచ్చారు. సమావేశాలలో పొన్నూరు, చేబ్రోలు మండలాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఇంటి పన్ను నూరుశాతం వసూలు చేయాలి

ఈవోపీఆర్‌డీ భార్గవ్



ఇంటి పన్నుల వసూళ్ల వివరాలను ఆన్‌లైన్‌లో పరిశీలిస్తున్న ఈవోపీఆర్‌డీ భార్గవ్

కొల్లిపర, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ఇంటి పన్ను నూటికి నూరుశాతం వసూలు చేయాలని ఈవోపీఆర్‌డీ భార్గవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రం కొల్లిపర పంచాయతీ కార్యాలయంలో ఇంటి పన్నుల వసూళ్ల వివరాలను ఆన్‌లైన్‌లో పరిశీలించారు. ఈ సందర్భంగా భార్గవ్ మాట్లాడుతూ మండలంలోని 20 గ్రామాల్లో కోటి 66లక్షల రూపాయలు ఇంటి పన్నులను వసూలు చేయాల్సి ఉందన్నారు. ఇప్పటివరకు కోటి 45లక్షల రూపాయలు వసూలైనట్లు పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శులు ఇంటి పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అదేవిధంగా పారిశుధ్యంపై దృష్టి పెట్టాలన్నారు. డ్రెయిన్లలో మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు.

అమరావతి పునర్నిర్మాణ సభను జయప్రదం చేద్దాం

● ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్

తెనాలి రూరల్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమానికి తెనాలి నియోజకవర్గం నుంచి వేలాదిగా ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కృష్ణా, గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్ర రాజధాని నిర్వీర్యమై పోయిందన్నారు. రాజధాని ఎక్కడ అంటే చెప్పుకోలేని పరిస్థితి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో నెలకొందని విమర్శించారు. గత టీడీపీ ప్రభుత్వంలో దేశ ప్రధాని నరేంద్రమోడీ అమరావతి నిర్మాణానికి భూమి పూజచేసి పనులు ప్రారంభించారని అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడు రాజధానికి తీర్చిదిద్దేందుకు భవన నిర్మాణాలు, ప్రభుత్వ కార్యాలయాలు, రోడ్లు నిర్మిస్తూ ముందుకు సాగారన్నారు. మధ్యలో ఎన్నికలు రావడం వైసీపీ అధికారం చేపట్టడంతో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న రాజధాని పనులను పూర్తిగా కుంటుపరిచి చివరకు రోడ్లు కూడా తవ్వి విధ్వంస పాలనకు నాందిపలికిందని విమర్శించారు. ఆంధ్రులు కలలు గన్న రాజధాని అమరావతిని భ్రమరావతిగా మాట్లాడి ప్రజలందరి మనోభావాలతో చెలగాటమాడారని ఆక్షేపించారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలుగా ఉండి విడిపోవాల్సి వచ్చిన అనంతరం రాజధాని నిర్మాణానికి అమరావతి ప్రాంత రైతులు మూడు పంటలు పండే భూమిని ప్రభుత్వానికి స్వచ్ఛందంగా అందించి అభివృద్ధిలో తమ వంతు భాగస్వాములుగా నిలిచారని గుర్తుచేశారు. వైసీపీ ఐదేళ్లపాలనలో భూములిచ్చినందుకు జగన్‌మోహన్‌రెడ్డి ఆ రైతులపై చేయని కక్షసాధింపు చర్యలు లేవని మహిళా రైతులపై లాఠీచార్జి చేయించిన ఘనత కూడా ఆ ప్రభుత్వానికే దక్కిందని ఘాటుగా విమర్శించారు. గత ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలందరూ మంచి ప్రభుత్వానికి ఓట్లువేసి ఘన విజయంతో గెలిపించుకున్నారని తిరిగి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌ల సారథ్యంలో ప్రధాని నరేంద్రమోడీ సహకారంతో యావత్తు దేశ ప్రజలు ఆంధ్రప్రదేశ్ వైపు చూసేలా రాజధాని పునర్నిర్మాణం చేపట్టడం జరుగుతుందని అందుకు ఈ నెల 2న ప్రధాని నరేంద్రమోదీ చేతులమీదుగా కార్యక్రమాలు జరగనున్నాయన్నారు. ఈ సభను జయప్రదం చేయాలని ఆలపాటి కోరారు. ఎమ్మెల్సీ బీటీనాయుడు, పట్టణ, మండల అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్, కేసన కోటేశ్వరరావు, మహమ్మద్ ఖుద్దుస్, జొన్నాదుల మహేష్, పలువురు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అమరావతి సభకు తరలివెళ్దాం

● జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు గాదె


తెనాలి రూరల్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): రాజధాని పునర్నిర్మాణ పనులు ఈ నెల 2న దేశ ప్రధాని నరేంద్రమోడీ శంకుస్థాపన సభ జరగనుందని దీనిలో ప్రతిఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు గాదె వెంకటేశ్వర్లు చెప్పారు. బుధవారం పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో నాయకులు, వీరమహిళలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రాజధాని పునర్నిర్మాణ సభకు వేలాది తరలివచ్చేలా దిశానిర్దేశం చేశారు. ఎమ్మెల్సీ బీటీనాయుడు, హరిదాసుగౌరి శంకర్, ఓఎస్‌డీ ఏసురత్నం, పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఉగ్రదాడిలో మృతిచెందిన మధుసూదనరావుకు నివాళి అర్పిస్తున్న జన సైనికులు

ఉగ్రదాడి మృతులకు ఘన నివాళి

పొన్నూరు టౌన్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ఉగ్రదాడి చేసి పర్యాటకులను హతమార్చిన సంఘటన దేశంపై దాడితో సమానమని జనసేన జిల్లా కార్యదర్శి దేశంశెట్టి సూర్య అన్నారు. స్థానిక వీవర్స్ కాలనీలో బుధవారం ఉగ్రదాడిలో మృతి చెందిన సోమిశెట్టి మధుసూదనరావు, ప్రాణాలు కోల్పోయిన మరో 26మంది భారతీయులకు జన సైనికులు నివాళులు అర్పించారు. వీవర్స్ కాలనీలోని డొక్కా సీతమ్మ జనసేన చలివేంద్రం వద్ద మృతులకు నివాళులు అర్పిస్తూ మౌనం పాటించారు. ఉగ్రదాడికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. అనంతరం పాదాచారులు, ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు ఆకుల గోపి, గడ్డమూరి చందు, సింగంశెట్టి శంకర్, వెంకటేశ్వరరావు, రామారావు, తదితరులు పాల్గొన్నారు.



ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన పాలకవర్గం

వాసవీ ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం


తెనాలి అర్బన్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): బోసురోడ్డులోని శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం బుధవారం రాత్రి జరిగింది. కమిటీ అధ్యక్షుడిగా పెండేల వెంకట్రావు, కార్యదర్శిగా తాతా శ్రీనివాసరావు సభ్యులచేత అనుగుంట్ల సాయిబాబు ప్రమాణం చేయించారు. పెనుగొండ వాసవి ఆలయ పీఠాధిపతి బాలస్వామి, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, టీడీపీ వాణిజ్య విభాగం అధ్యక్షుడు డూండి రాకేష్, రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రామసత్యనారాయణ పాల్గొన్నారు. కాగా ఆలయంలో పాత కమిటీ కొత్త కమిటీకి మధ్య వివాదం నడుస్తున్న నేపథ్యంలో ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పోలీసులు బందోబస్తు ఏర్పాటుచేశారు. పాత కమిటీ ప్రతినిధులు దేసు శ్రీనివాసరావు, ఉప్పల వరదరాజులు, ఇతర సభ్యులు విలేకరులతో మాట్లాడుతూ, ప్రమాణ స్వీకారం చెల్లదని చెప్పారు. పాత కమిటీ రద్దు కాకుండా కొత్త కమిటీని ఎలా ఎన్నుకుంటారని ప్రశ్నించారు.



కొల్లిపరలో బసవేశ్వరుడి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధికారులు

సామాజిక విప్లవకారుడు బసవన్న: పరిపాలనాధికారి ప్రతాప్‌రెడ్డి

కొల్లిపర, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): కుల, వర్ణ, లింగ వివక్షను వ్యతిరేకించి పోరాడిన సామాజిక విప్లవకారుడు బసవన్న అని పరిపాలనాధికారి ప్రతాప్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రం కొల్లిపర మండల పరిషత్ కార్యాలయంలో బసవేశ్వరుడు జయంతిని అధికారులు ఘనంగా నిర్వహించారు. బసవేశ్వరుడి చిత్రపటానికి అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు పాటుపడిన వ్యక్తి అన్నారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసమూర్తి, ఏపీవో వెంకయ్య, టెక్నికల్ అసిస్టెంట్ అజయ్, మండల పరిషత్ సిబ్బంది మర్రెడ్డి వెంకటరెడ్డి, కె.హైమావతి, కె.సుబ్బులు పాల్గొన్నారు.



స్పెల్లింగ్ పోటీల్లో విజేత హార్దీని అభినందిస్తున్న బీజేఆర్ కమిటీ సభ్యులు

స్పెల్లింగ్ పోటీల్లో విజయం సాధించిన హార్దీకి అభినందనలు

తెనాలి అర్బన్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): స్పెల్లింగ్ పోటీల్లో విజయం సాధించిన హార్దీని పలువురు అభినందించారు. గుజరాత్‌లోని వడోదరలో ఈ నెల 28న జరిగిన పోటీల్లో పలు రాష్ట్రాల నుంచి బాల బాలికలు హాజరయ్యారు. పట్టణానికి చెందిన ఐదో తరగతి చదువుతున్న హార్దీ ఈ పోటీల్లో పాల్గొని విజేతగా నిలిచాడు. ఈ సందర్భంగా బుధవారం బీజేఆర్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. రైల్వే స్టేషన్‌లో స్వాగతం పలికి అభినందించారు. మేకల సురేష్, కమలాకర్, నలుకుర్తి రమేష్, శరత్, శ్యాం తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల్లో వేసవి శిక్షణ

తెనాలి అర్బన్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని నెహ్రూరోడ్డులోని గ్రంథాలయంలో వేసవి శిక్షణ తరగతులు నిర్వహించారు. బుధవారం శిక్షణ శిబిరంలో పలువురు విద్యార్థులు చిత్రలేఖనం, కథలు, చెస్ వంటి పలు అంశాలలో శిక్షణ పొందారు. లైబ్రేరియన్ లావణ్యసుధ పర్యవేక్షణలో పలువురు విద్యార్థులు శిబిరంలో చురుకుగా పాల్గొన్నారు. విశ్రాంత ఉపాధ్యాయులు సేవలు అందిస్తున్నారు. గ్రంథాలయ నిర్వాహకురాలు లావణ్యసుధ పర్యవేక్షించారు. కొత్తపేటలోని మహిళా బాలల గ్రంథాలయంలో బాల బాలికలు చిత్రలేఖనం, చదరంగంలో మెళకువలు నేర్చుకున్నారు. గ్రంథాలయ అధికారి అంజని పర్యవేక్షించారు.

దివ్యాంగులకు చక్రాల కుర్చీల వితరణ

పొన్నూరు టౌన్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): సమాజసేవలో రోటరీ క్లబ్‌లు భాగస్వామ్యం అవుతున్నాయని రోటరీ జిల్లా గవర్నర్ శరత్ చౌదరి అన్నారు. పట్టణంలోని భవిత కేంద్రంలో రోటరీ క్లబ్‌ల ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు కలిగిన 20మంది చిన్నారులకు 20 చక్రాల కుర్చీలను గవర్నర్ శరత్ చౌదరి మంగళవారం అందజేశారు. అలాగే ఆర్టీసీ బస్టాండ్‌లో చిన్నారులకు పాలు ఇచ్చే తల్లుల కోసం ప్రత్యేక ఫీడర్ రూమ్‌లను రోటరీ క్లబ్‌లు నిర్మించగా గవర్నర్ శరత్ చౌదరి ప్రారంభించారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్ష, కార్యదర్శులు రవి రాకేష్‌దేవ్, నన్నపనేని బాలకృష్ణ, ఇన్నర్ వీల్ అధ్యక్షురాలు సరోజనిదేవి, తదితరులు పాల్గొన్నారు.



చిన్నారులకు చక్రాల కుర్చీలను అందజేస్తున్న రోటరీ నిర్వాహకులు

ఉన్నత విద్య, సమున్నత వ్యక్తిత్వంతోనే ఉజ్వల భవిష్యత్తు


ఐసీసీఆర్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ అంజురంజన్



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఐసీసీఆర్ డిప్యూటీ డైరెక్టర్ అంజు రంజన్

పెదకాకాని, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు ఉన్నత విద్య, సమున్నత వ్యక్తిత్వంతోనే ఉజ్వల భవిష్యత్తు సాకారమవుతుందని కేంద్ర ప్రభుత్వ ఎక్స్‌టర్నల్ అఫైర్స్ మంత్రిత్వ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ అంజు రంజన్ విద్యార్థులకు తెలియజేశారు. బుధవారం వర్సిటీలో నిర్వహించిన కెరీర్ డెవలప్మెంట్ స్ట్రాటజీస్ ఫర్ సక్సెస్ అనే అవగాహన సదస్సులో ఆమె కీలకోపన్యాసకురాలిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత విద్య తర్వాత అయోమయ స్థితిలో పడవద్దన్నారు. విద్యార్థులకు ఏ అంశంలోనైతే ఎక్కువ మక్కువ ఉంటుందో ఆ సబ్జెక్టులోనే ఉన్నత విద్యను అభ్యసించాలని ఆమె విద్యార్థులకు తన జీవితాన్ని ఉదాహరణగా చెప్పారు. సదస్సులో వర్సిటీ రెక్టార్ ఆచార్య కె రత్న షీలామణి మాట్లాడుతూ విద్యార్థులు సరియైన విధంగా స్ఫూర్తి పొందాలన్నారు. వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య జి సింహాచలం, వర్సిటీ ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ సెల్ డైరెక్టర్ ఆచార్య పి.పద్మావతి, ఆర్ట్స్ కామర్స్ లా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎమ్ సురేష్ కుమార్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ప్రమీలరాణి, ఇంజినీరింగ్ కళాశాల సహాయ ప్రిన్సిపాల్స్ డాక్టర్ గోపీకృష్ణ, డాక్టర్ చంద్రమౌళి సిబ్బంది విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సహకారం అభినందనీయం: జడ్పీ చైర్‌పర్సన్



ప్రసంగిస్తున్న జడ్పీ చైర్మన్ కత్తెర హెనీ క్రిస్టీనా

పెదకాకాని, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): పూర్వ విద్యార్థుల సహకారం అభినందనీయమని జిల్లా పరిషత్ చైర్మన్ కత్తెర హెనీ క్రిస్టీనా అన్నారు. పెదకాకాని మండల పరిధిలోని నంబూరు వేమన జడ్పీహెచ్‌ఎస్ పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన ప్లాటినం జూబ్లీ భవన ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిథిగా ఆమె పాల్గొన్నారు. సభకు సంఘ అధ్యక్షుడు ఈమని ప్రతాపరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ చదువుకున్న స్కూలుకు తిరిగి ఏదో ఒకటి చేయాలన్న గొప్ప ఆలోచన మంచి పరిణామం అన్నారు. సుమారు రూ.50లక్షల వ్యయంతో భవనం నిర్మించిన పూర్వ విద్యార్థుల సంఘం కృషిని అభినందించారు. భవన నిర్మాణానికి విరాళాలు అందజేసిన దాతలను జడ్పీ చైర్మన్ సన్మానించారు. కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు వాసా మాణిక్యాలరావు, ప్రధాన కార్యదర్శి నంబూరు నాగేశ్వరరావు, కోశాధికారి డాక్టర్ కుర్రా కృష్ణ, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ బి.శంకర్రావు, పాఠశాల హెచ్ఎం సీహెచ్ కొండయ్య, పూర్వ విద్యార్థులు అంజిరెడ్డి మాస్టారు, జి.సర్వారెడ్డి, జి.పిచ్చిరెడ్డి, జి.సంజీవరెడ్డి పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.